
ఈనాడు
కుమురం భీం

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు


వాటర్ ట్యాంకు చుట్టూ పేరుకుపోయిన దుర్గంధపు పాచు


విద్యార్థులకు ఒకటే కూర, ముద్దలు ముద్దలుగా ఉన్న అన్నమే దిక్కు..

పరుగెత్తలేకపోతున్నారు..



రాష్ట్రంలో క్రీడా పాఠశాలలు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నాయి. భారీ అంచనాలతో క్రీడా పాఠశాలలో చేరిన విద్యార్థులు నిరాశకు గురవుతున్నారు. తల్లిదండ్రుల్లోనూ సచిన్‌తెందుల్కర్, పీవీ సింధు, దీపా కర్మాకర్ వంటి ఉద్దండ క్రీడాకారులను మదిలోకి తెచ్చుకుంటున్నారు. హామీలకు, ప్రచార ఆర్భాటాలకు.. వాటి ద్వారా వస్తున్న ఫలితాలకు పొంతన లేకుండా పోతుంది. ఎన్నో ఆశలు, ఆశయాలతో క్రీడా పాఠశాలల్లో చేరిన వాళ్లు కొద్దికాలం తర్వాత తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. స్థాయికి తగిన క్రీడాశిక్షకులు లేక పోటీల్లో తగినన్ని ఫలితాలు పొందడం లేదు. సరిపడా ఉపాధ్యాయులు లేక చదువులు అంతంతమాత్రంగానే సాగుతున్నాయి. క్రీడాపాఠశాలల్లో ఒకరిద్దరు క్రీడాకారులు వెలుగు చూపుతున్నా.. ఎందరో క్రీడాకారుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా ఉంటుంది. స్థాయిగల క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన క్రీడాపాఠశాలల వ్యవస్థలో కనీసం వసతి భవనాలు, వారి సాధనకు తగిన క్రీడా సామగ్రి, సరైన ఆహారం అందించడంలో క్రీడాపాఠశాలలు విఫలమవుతున్నాయి.

ఈనాడు–ఆదిలాబాద్

ఈనాడు పరిశీలన

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏడాది క్రితం క్రీడాపాఠశాలను ఏర్పాటు చేశారు. ఇందులో చేరిన విద్యార్థులను దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయిలో శిక్షణ అందించాల్సి ఉంది. సరైన సదుపాయాలు, శిక్షకులు, క్రీడా సామగ్రి అందుబాటులో లేవు. దాదాపు పదికి పైగా క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉన్నా.. శిక్షకుల కొరత వల్ల అవి పూర్తిస్థాయిలో అందించడంలేదు. శాశ్వత శిక్షకుల నియామకాలు చేయడం లేదు. దీంతో పొరుగు సేవలు, ఒప్పంద పద్ధతిలో మాత్రమే నియామకాలు జరుపుతున్నారు. ఈ (మిగతా 7లో)

వరంగల్‌కు చెందిన ఈ బాలిక పేరు నవ్య. ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. కొన్నాళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నా.. ఏనాడు ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. ఈమెకు కేర్‌టేకర్ నాలుగు గోలీలు (మాత్రలు) ఇచ్చి విశ్రాంతి తీసుకుంటే తగ్గిపోతుందని సలహా ఇచ్చేస్తున్నారు. కానీ.. అసలు వ్యాధి తగ్గకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుంది. వాస్తవానికి ఈ క్రీడా పాఠశాలలో వైద్యులను నియమించకపోవడంతో విద్యార్థులకు ఇలాంటి అగచాట్లు తప్పడం లేదు.





ప్రత్యామ్నాయ పంటలు వేయాలి



ఆసిఫాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

ఇంటర్వ్యూ

● వర్షాభావ పరిస్థితులపై అప్రమత్తం కావాలి
● 'న్యూస్‌టుడే'తో జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు..

తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెల కొన్న నేపథ్యంలో జిల్లాలో కరవు పరిస్థితికి దారితీస్తోంది. విత్తనాల మొలకెత్తిన సమయం నుంచి 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంట చేలు నెర్రెలు బారుతున్నాయి. వరిపంట నారుమడుల దశలోనే మాడిపోగా పత్తి, సోయా, మొక్కజొన్న, కంది, పెసర తదితర పంటలు తడి అందక వాడిపోతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 560.6 మి.మీ. వర్షం అవసరముండగా కేవలం 364మి.మీ. వర్షం కురిసింది. దీంతో జిల్లాలో ఏ ఒక్క జలాశయంలోనూ, మిషన్ కాకతీయ కింద పూడిక తీసిన 241 చెరువులు, కుంటల్లోనూ నీరు చేరలేదు. దీంతో ఈ ఆయకట్టు బీడుగా మారే ప్రమాదం కనిపిస్తోంది. కుమురం భీం, వట్టివాగు జలాశయాల్లో కాస్తోకూస్తో నీరున్నా పది శాతం ఆయకట్టుకు కూడా అందదు. ఈ దశలో రైతులు ప్రత్యామ్నాయం వైపు ఆలోచించకపోతే తీవ్ర కరవును ఎదుర్కొనక తప్పదు. తాజా పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి..

న్యూస్‌టుడే: వర్షాలు కరవైన నేపథ్యంలో జిల్లాలో పంటల పరిస్థితి ఎలా ఉంది.?

జిల్లా వ్యవసాయాధికారి: ఇప్పటివరకు జిల్లాలో సాధారణం కంటే సుమారు 200ల మి.మీ. (మిగతా 7లో)

అనారోగ్యం 'కొని'తెచ్చుకున్నట్లే..!



జైనూరు, న్యూస్‌టుడే

జిల్లాలో కల్తీ రక్కసి రాజ్యమేలుతోంది. ప్రజావసరాలను ఆసరాగా చేసుకొని అక్రమార్కులు ఆహార పదార్థాలను కల్తీ చేసి మార్కెట్‌లో బహిరంగంగా విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఈ వ్యవహారమంతా దర్జాగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదీ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లా వ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాలు, కాలం చెల్లిన సరకులు, తినుబండారాలు, కల్తీ విత్తనాలు, రసాయన ఎరువులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. జిల్లాలో జోరుగా కొనసాగుతున్న కల్తీ వ్యాపారంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

✷ విచ్చలవిడిగా కాలం చెల్లిన ఆహార పదార్థాల విక్రయాలు

✷ రహదారిపైనే శుచి, శుభ్రత లేని తినుబండారాలు

✷ నిద్ర మత్తులో అధికార యంత్రాంగం

నకిలీ మిరప విత్తనాలు ఓ వైపు రైతులను నష్టాల్లో ముంచగా.. మరోవైపు కల్తీకారం ప్రజలను బెంబేలెత్తిస్తోంది. హోటళ్లు, శుభకార్యాలు వివిధ విందుల్లో ఎక్కువగా మార్కెట్‌లో దొరికే కారం పొడినే ఉపయోగిస్తున్నారు. మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీలను పోలి ఉండే తక్కువ ధరకు లభించే కారం పొడి పొట్లాలను తయారు చేస్తూ జనం కంట్లో కారం కొడుతున్నారు. అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా మార్కెట్‌లో దొరికే తడిసిన ఎండుమిర్చి, వాటి తొడిమెలను కారంలో ఉపయోగిస్తున్నారు. వాస్తవంగా అయితే ఎండుమిర్చినే కారంగా ఉపయోగించాలి. వాటితో పాటు తాలు కాయలు(రంగుపోయిన ఎండు మిర్చిలు) ఎక్కువగా వాడుతారు. దీంతో (మిగతా 7లో)


ఈ చిత్రంలో జైనూరు వారపు సంతలో రహదారి పక్కనే యథేచ్ఛగా తినుబండారాలు విక్రయిస్తున్నాడు. రహదారి నుంచి వందలు, వేల సంఖ్యలో వాహనాలు వెళ్తాయి. దీంతో పక్కనే గల ఈ దుకాణంలో నోరూరించే తినుబండారాలపై అమాంతం దుమ్ము, ధూళి ఎగిరిపడుతుంది. తినుబండారాల శుచి, శుభ్రతపై వర్తకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కలుషితమవుతున్నాయి. అవి కాస్త కొని తింటే ఇక అనారోగ్యం బారిన పడక తప్పదు. పైగా కల్తీ నూనె వాడకంతో పాటు వారసంతలో రోజంతా విక్రయించగా మిగిలినవి మరుసటి రోజున మరో సంతలో విక్రయిస్తూ ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.



పట్టణంలోని ఓ కిరాణ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు

కిరాణ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని పలు కిరాణదుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. గురువారం ఉదయం పట్టణంలోని సినిమారోడ్, అంబేద్కర్‌చౌక్, గాంధీచౌక్ తదితర ప్రాంతాల్లోని హోల్‌సెల్ దుకాణాల్లో ఆహార సామగ్రిని పరిశీలించారు. నూనెలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. నాసిరకం సామగ్రి ఉన్న చోట వాటిని సీజ్ చేశారు. ఆయా దుకాణాల్లో నూనెలు, ఇతర వస్తువుల నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఆహార తనిఖీ అధికారి బాపూజీ మాట్లాడుతూ కల్తీలను నిరోధించేందుకు ప్రభుత్వ ఆదేశాను ప్రకారం దాడులు చేపడుతున్నామని చెప్పారు. సేకరించిన నమూనాలను ఆహార భద్రత ప్రయోగశాలకు పంపిస్తామని అక్కడ్నుంచి నివేదిక రాగానే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సభ్యులు సీఐ పురుషోత్తం, ఎస్సై సుబ్బారావు, కానిస్టేబుళ్లు ఉన్నారు.



నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ కూడళ్లలో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్తున్న దొంగను ఆదిలాబాద్ పట్టణ పోలీసులు సీసీఎస్ సిబ్బంది సహాయంతో పట్టుకున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు ఉన్నతాధికారి శ్రీనివాస్ గురువారం డీపీవోలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీచౌక్‌లో సీఐ సురేష్ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అదుపులోకి తీసుకుని విచారించగా, మహారాష్ట్రలోని అర్ని గ్రామానికి చెందిన సయ్యద్ ఫారూఖ్‌గా పోలీసులు గుర్తించారు. పట్టణంలోని పలుకూడళ్లలో ద్విచక్రవాహనాలు దొంగలించానని, వాటిని మూతపడ్డ సీసీఐ పరిశ్రమలో దాచినట్లు ఫారూఖ్ చెప్పాడు. దాని ఆధారంగా తొమ్మిది వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగకు సహకరించిన ఆయన సోదరుడు సయ్యద్ ఇక్బాల్ పరారీలో ఉన్నాడు. ఇకనుంచి నిరంతర నిఘా పెంచి వాహనాల దొంగలపై దృష్టిసారిస్తామని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు లక్ష్మీనారాయణ, నర్సింహారెడ్డి, పట్టణ సీఐ సురేష్, ఎస్సై బాఖీ, గుణవంత్‌రావ్, హెడ్ కానిస్టేబుళ్లు సిరాజ్ ఖాన్, వెంకటస్వామి, కానిస్టేబుళ్లు జాకీర్ అలీ, రమేష్, మంగళ్‌సింగ్, మహేందర్, తిరుపతి, రమణ, రాములు తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడ్డ దొంగ, ద్విచక్రవాహనాలతో ఎస్పీ శ్రీనివాస్, సివిల్, సీసీఎస్ పోలీసులు

దేశీదారు తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

● 288 సీసాలు స్వాధీనం

జైనథ్, న్యూస్‌టుడే: మహారాష్ట్ర నుంచి జైనథ్ మండలంలోని మాండగడకు అక్రమంగా దేశీదారు సీసాలను తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మాండగడకు చెందిన అకునూరి లస్మన్న మరో ఇద్దరితో కలిసి మహారాష్ట్రలోని చనాఖా గ్రామం నుంచి మాండగడకు తలపై దేశీదారు పెట్టెలను మోసుకొస్తున్నార న్నారు. ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి మాండగడ సమీపంలో మాటు వేసి పట్టుకున్నామని వివరించారు. ఇద్దరు వ్యక్తులు తమను చూసి పారిపోయారని లస్మన్న అనే వ్యక్తిని పట్టుకొని అతడి వద్దనుంచి నుంచి 288 దేశీదారు సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దాడిలో సిబ్బంది విఠల్, నరేష్, మహ్మద్, ప్రకాష్, కార్తీక్, నరేందర్, సాయి పాల్గొన్నారు.



మాండగడలో స్వాధీనం చేసుకున్న దేశీదారు సీసాలతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేష్, సిబ్బంది

పరీక్షల బోర్డు విభజన

● ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త జిల్లాలవారీగా నిర్వహణ

దండేపల్లి, న్యూస్‌టుడే: కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో పాలనాపరమైన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ శాఖలను విభజించారు. పాఠశాల విద్య లోనూ విభజన ప్రక్రియ పూర్తిచేశారు. కొత్త జిల్లాలు గతేడాది అక్టోబరులో ఏర్పడినా విద్యాసంవత్సరం మధ్యలో ఎలాంటి మార్పులు చేయకుండా ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలోనే పాఠశాల విద్యను కొనసాగించారు. ఈఏడాది మార్చిలో జరిగిన వార్షిక పరీక్షలు సైతం ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం ఆధ్వర్యంలోనే నిర్వహించారు. ప్రస్తుతం నూతన విద్యాసంవత్సరం ప్రారంభమై సంగ్రహణాత్మక పరీక్షలు (ఎస్ఏ) సమీపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పరీక్షలకు అనుగుణంగా కొత్తగా ఏర్పడిన జిల్లాలో పరీక్షల బోర్డు ఏర్పాటు చేయాలనే అంశంపై గత నెలలో హైదరాబాద్‌లో విద్యాశాఖ సంచాలకుడు కిషన్, ఎస్ఈఆర్టీ సంచాలకుడు శేషుకుమారి ఆధ్వర్యంలో చర్చించి కొత్త జిల్లాల్లో పరీక్షల బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా ఉమ్మడి జిల్లాల నుంచి సాధారణ పరీక్షల విభాగం (డీసీఈబీ)ను విభజించి కొత్తగా జిల్లాలవారీగా ఏర్పాటు చేశారు.

మార్గదర్శకాలు ఖరారు

డీసీఈబీ విభజన పూర్తి చేసి పరీక్షల నిర్వహణకు అనుగుణంగా మార్గదర్శకాలను రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లా విద్యాధికారి డీసీఈబీ ఛైర్మన్‌గా, ఉపవిద్యాధికారి ఉపాధ్యక్షుడిగా, జిల్లాలోని ఏదైనా ఒక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శిగా ఉంటారు. మరో 11 మంది సభ్యులతో పాటు జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ ఎక్స్‌ఆఫిషియో సభ్యుడిగా ఉంటారు. జిల్లాలో ప్రశ్నపత్రాల పంపిణీకి 6 కేంద్రాలు ఉన్నాయి. జిల్లా డీసీఈబీ నుంచి ఈకేంద్రాలకు చేరవేస్తారు. అక్కడి నుంచి వీటి పరిధిలోని అన్ని పాఠశాలలకు అందిస్తారు. పంపిణీ కేంద్రాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆరుగురు సభ్యులతో పాటు మరో ఐదుగురు సభ్యులు కమిటీలో ఉంటారు.



మంచిర్యాలలో ఎస్ఏ పరీక్ష ప్రశ్నాపత్రాలపై చర్చిస్తున్న డీసీఈబీ కమిటి సభ్యులు

పంపిణీ కేంద్రాలు ఇవి

మంచిర్యాల జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల (లక్సెట్టిపేట), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (చెన్నూరు), ప్రభుత్వ పాఠశాల (బెల్లంపల్లి), జడ్పీ ఉన్నత పాఠశాల (మందమర్రి), జడ్పీ ఉన్నత పాఠశాల (తాండూరు)

ఇవీ విధులు..

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఏడాదికి రెండు సార్లు జరిగే సంగ్రహణాత్మక పరీక్షలు (ఎస్ఏ 1, ఏఎస్ 2) నిర్వహించడానికి అవసరమైన ప్రశ్నపత్రాలు తయారు చేయాల్సి ఉంటుంది. 1 నుంచి ఐదో తరగతి వరకు కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వీటిని అందజేస్తారు. ఆరు నుంచి పదో తరగతి వరకు మాత్రం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూర్బా, ఆదర్శ ఇలా అన్ని ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు బడులకు కూడా అందజేస్తారు. దీనికోసం ఆరు నుంచి పదో తరగతి వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుంచి పరీక్షా ఫీజును వసూలు చేస్తారు. సెప్టెంబరు రెండు లేదా మూడో వారంలో నిర్వహించనున్న సంగ్రహణాత్మక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల తయారీ, పంపిణీ, పరీక్షల నిర్వహణ తదితర విషయాలపై ఇటీవల కమిటీ సభ్యుల సమావేశంలోనూ చర్చించారు. ఈ విద్యా సంవత్సరంలో జరిగే పరీక్షల నిర్వహణ, ప్రశ్నపత్రాల తయారీపై చర్చించారు.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డీసీఈబీ కార్యాలయం

ఇదీ పాఠశాలలు, విద్యార్థుల లెక్కా

ప్రాథమిక:	506
ప్రాథమికోన్నత:	96
ఉన్నత :	108
ప్రైవేటు పాఠశాలలు :	237
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య:	53,561
ప్రైవేటులో విద్యార్థుల సంఖ్య:	51 వేలు

సక్రమంగా పరీక్షల నిర్వహణకు కృషి

సుసర్ల సురేష్‌బాబు, పరీక్షల సహాయ కమిషనర్, మంచిర్యాల

జిల్లాలో ఈఏడాది కొత్తగా డీసీఈబీ ఏర్పాటు చేశాం. ఒకటి నుంచి ఐదో తరగతి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆరు నుంచి పదో తరగతి వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ప్రశ్నపత్రాలు అందించాం. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలకు మాత్రమే ఇస్తాం. వీరంతా ప్రభుత్వ నిబంధలకు అనుగుణంగానే పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం.

పకడ్బందీగా డీసీఈబీ పరీక్షలు

డా.రవికాంత్, జిల్లా విద్యాధికారి మంచిర్యాల

గతంలో ఉమ్మడి జిల్లా వారిగా ఉన్న డీసీఈబీ ఈవిద్యాసంవత్సరం నుంచి విభజించి మన జిల్లాకు ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పటికే డీసీఈబీ కార్యదర్శిని నియమించాం. పూర్తి స్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేస్తాం. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రశ్నపత్రాలు సీసీఈ పద్ధతిలో తయారు చేస్తాం.

డీసీఈబీ కార్యదర్శిగా కొండు భీంరావు



ఈఏడాది కొత్తగా ఏర్పడిన డీసీఈబీ కార్యదర్శిగా జిల్లా కేంద్రంలోని చెన్నూరు రోడ్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండు భీంరావు నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా విద్యాధికారి భీంరావును నియమించారు. ఏడాదిలో రెండు సార్లు జరిగే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ప్రశ్నపత్రాల తయారీలో ఎటువంటి లోపాలు లేకుండా కృషి చేయాల్సి ఉంటుంది. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంతో పాటు సకాలంలో ప్రశ్నపత్రాలు అందేలా కృషి చేస్తానని భీంరావు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఏటీడబ్ల్యుఏసీ ఛైర్మన్ లక్కెరావు

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ఇగ్నైట్‌ఫెస్ట్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్‌లోని గిరిజన గురుకుల కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇగ్నైట్‌ఫెస్ట్‌లో కె.రాజ్‌కుమార్ ఆంగ్ల ఉపన్యాసం, ఎం.జీవన్ తెలుగు వ్యాసరచనలో ప్రథమ, జె.మహెందర్ క్విజ్‌లో ప్రథమ, జె.మనోజ్‌కుమార్ ఆంగ్ల చర్చతో ద్వితీయ స్థానం, బి.నిఖిల్ స్పెల్‌బిలో ద్వితీయ, జె.కల్యాణ యూత్ పార్లమెంటులో ప్రథమ స్థానం, ఆంగ్లం, తెలుగు చర్చలో తృతీయ జె.ప్రవీణ్, జె.విజయరాజ్ ఆంగ్ల వ్యాసరచనలో తృతీయ స్థానం సాధించారు. వీరు ఏటీడబ్ల్యుఏసీ ఛైర్మన్ కనక లక్కెరావ్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. త్వరలోనే నిర్వహించే రాష్ట్రస్థాయి ఇగ్నైట్ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావ్, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

● నేడు విద్యా సంస్థల బంద్‌కు ఎంఎస్‌ఎఫ్ పిలుపు

● మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దోవిందు నరేష్

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మాదిగ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఈ నెల 11న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. మంచిర్యాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఇచ్చిన బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించి స్వచ్ఛందంగా బంద్ పాటించాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణతోనే విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో జాప్యం చేయడంతో విద్యా, ఉద్యోగ నియామకాల్లో మాదగ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత రెండు దశాబ్దాలుగా మంద కృష్ణ పోరాటం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మాదిగ విద్యార్థి సంఘం పోరాటం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సంఘం నాయకులు చెన్నూరి సమ్మయ్య, జంగపల్లి వెంకటేశ్, రాజబాబు, వెంకటేశ్, ప్రేమ్‌కుమార్, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవిందు నరేష్ తదితరులు

ఉత్సాహముంది.. ప్రోత్సాహమే లేదు!

- ఆసక్తి ఉన్నా.. అనుమతులు కరవు
- నెరవేరని మంత్రి హామీ
- మౌలిక సదుపాయాలు కరవు
- ఈ ఏడాది కూడా ఉర్దూ మాధ్యమం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులే
- జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల దుస్థితి

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే

కుమురం భీం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉర్దూ మాధ్యమంలో పలు కోర్సుల నిర్వహణ లేక ఆ మాధ్యమం విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. జిల్లాలోని కేవలం రెండు జూనియర్ కళాశాలల్లో కేవలం ఉర్దూ హెచ్‌ఈసీ గ్రూపునకు మాత్రమే అనుమతి ఉండగా, మిగతా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులను చదువుకునేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ ఆ కోర్సులు లేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉర్దూ మాధ్యమం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సుల అనుమతి లేదు. కనీసం ప్రైవేటు కళాశాలల్లోనూ ఈ మాధ్యమం కోర్సులు లేక విద్యార్థులు ఇతర మాధ్యమంలోకి చేరి చదువుకోవాల్సి వస్తోంది. విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామీ మూలకు చేరింది.

కుమురం భీం జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌తోపాటు, ఇతర ప్రాంతాల్లోని దాదాపు 18 ఉర్దూ ప్రభుత్వ, ప్రైయివేటు, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలున్నాయి. ప్రతి ఏడాది దాదాపు వెయ్యికి పైగా ఉర్దూ మాధ్యమం విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం ఉర్దూ మాధ్యమంలో హెచ్‌ఈసీ గ్రూపు ఉండగా, మిగతా ఏ కళాశాలల్లోనూ ఉర్దూ మాధ్యమం గ్రూపులకు అనుమతి లేదు. కేవలం కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'సెల్ఫ్ ఫైనాన్స్' కమిటీ ఆధ్వర్యంలో గత అయిదేళ్లుగా ఎంపీసీ, బైపీసీ కోర్సులు నిర్వహణ చేపడుతున్నారు. కమిటీ ఆధ్వర్యంలో ముందుగానే దాదాపు ఈ కోర్సుల నిర్వహణకు దాదాపు రూ.1.50 లక్షల డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ కోర్సుల నిర్వహణకు ప్రభుత్వం నుంచి అనుమతినిస్తారు. అయితే ఈ కోర్సులకు బోధించే అధ్యాపకులకు సైతం కమిటీ ఆధ్వర్యంలో వేతనాలను చెల్లిస్తారు. మిగతా పరీక్షల నిర్వహణ తదితర అంశాలను ప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగుతుంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోనే ఉర్దూ మాధ్యమం బైపీసీ, ఎంపీసీ కోర్సులు లేక పోవడంతో మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన పలువురు ఉర్దూ మాధ్యమం విద్యార్థులు వచ్చి స్థానిక కళాశాలలోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చేరి విద్యను అభ్యసిస్తున్నారు.



ఎంపీసీకి కేటాయించిన శిథిల గది

కలగానే మంత్రి హామీ

సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం కార్యక్రమం సందర్భంగా 2016 ఫిబ్రవరి 28న ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, మంత్రులు జోగురామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తదితరులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి ఈ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కింద ఉర్దూ మాధ్యమంలో నిర్వహిస్తున్న బైపీసీ, ఎంపీసీ విద్యార్థుల గదులను పరిశీలించారు. ఈ విద్యార్థుల కోర్సులను కూడా ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. 2016 విద్యా సంవత్సరం జులై, ఆగస్టు మాసంలోనే ఉర్దూ కోర్సులను కూడా ప్రభుత్వ హయాంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని, ఉర్దూ అధ్యాపకులను కూడా నియమిస్తామని హామీ ఇచ్చారు. అదనపు గదుల కోసం రూ.కోటి మంజూరు చేస్తామని హామీ ఇవ్వగా, ఆ నిధులు మంజూరు కాగా ప్రస్తుతం అదనపు గదుల నిర్మాణం జరుగుతోంది. కాని ఈ ఏడాది కూడా మంత్రి హామీ నేరవేరక పోగా, ఉర్దూ మాధ్యమంలోని బైపీసీ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రవేశాలు తీసుకున్నారు. ఉర్దూ ఎంపీసీ చదువుకునేందుకు పలువురు విద్యార్థులు ఆసక్తి చూపినప్పటికీ, ఆ కోర్సును నిర్వహించడం లేదని, కేవలం బైపీసీలోనే అడ్మిషన్లు తీసుకున్నారు.



రేకుల షెడ్డు

2016 ఫిబ్రవరి 28న కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సందర్శించారు. ఈ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో బైపీసీ, ఎంపీసీ గ్రూపులు లేవు. కేవలం హెచ్‌ఈసీ గ్రూపు మాత్రమే ఉంది. అయితే బైపీసీ, ఎంపీసీ గ్రూపులను 'సెల్ఫ్ ఫైనాన్స్' కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపులకు బోధించే అధ్యాపకుల వేతనాలను సైతం కమిటీ ఆధ్వర్యంలో చెల్లిస్తున్నారు.

బైపీసీ, ఎంపీసీ గ్రూపు విద్యార్థులు మంత్రిని కలిసి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉర్దూ మాధ్యమం బైపీసీ, ఎంపీసీ కోర్సులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా చదువులు సక్రమంగా సాగడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కోర్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకుని, అధ్యాపకులను నియమించి, గదుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి హామీ గత రెండేళ్లుగా అమలు కావడం లేదు. ఆగస్టు 10వ తేదీన ఇంటర్ కోర్సుల్లో ప్రవేశం చివరి తేదీ కాగా, సెల్ఫ్ ఫైనాన్స్ కింద ఉర్దూ మాధ్యమంలోని కేవలం బైపీసీ ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా అనుమతించారు. కాని ప్రభుత్వం నుంచి ఈ కోర్సుల నిర్వహణకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు.



ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరికి ఉర్దూ మాధ్యమం విద్యార్థుల వినతి (పాత చిత్రం)



ఒకే గదిలో ఎంపీసీ, బైపీసీ ఉర్దూ మాధ్యమం విద్యార్థుల చదువులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల కింద ఉర్దూ మాధ్యమంలో బైపీసీ, ఎంపీసీ కోర్సులు నిర్వహిస్తున్నారు. అయితే కళాశాలలోని రెండు రేకుల షెడ్లు కేటాయించగా, ఒక షెడ్డు పూర్తిగా శిథిలమైంది. దీంతో ఈ మాధ్యమం బైపీసీ, ఎంపీసీ విద్యార్థులు ఒకే గదిలో ఇరుగ్గా అసౌకర్యాల మధ్య చదువులను కొనసాగిస్తున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సేవా దృక్పథం



- మహ్మద్ ముథాబిక్ ఉద్దీన్, అధ్యాపకుడు, కాగజ్‌నగర్

సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు సేవా దృక్పథంతో విద్యను బోధిస్తున్నాం. కమిటీ ఆధ్వర్యంలో అతి తక్కువ వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆ వేతనం కూడా గత కొన్ని నెలలుగా అందడం లేదు. అయినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, బోధిస్తున్నాం. ప్రభుత్వం సత్వరమే ఉర్దూ మాధ్యమంలో బోధించే అధ్యాపకులను కూడా ఒప్పంద అధ్యాపకులుగా నియమించాలి.

ప్రభుత్వ కళాశాలల్లో కోర్సులకు అనుమతి ఇవ్వాలి



- అయిషా అంజుమ్, బైపీసీ, ప్రథమ సంవత్సరం, మహాదేవ్‌పూర్, కరీంనగర్

ప్రభుత్వ కళాశాలల్లోనూ ఉర్దూ మాధ్యమంలోని అన్ని కోర్సులకు నిర్వహణకు అనుమతి ఇవ్వాలి. కేవలం పలు కళాశాలల్లో హెచ్‌ఈసీ కోర్సులకు మాత్రమే అనుమతి ఉండగా, బైపీసీ, ఎంపీసీ కోర్సుల నిర్వహణ లేక ఉన్నత చదువులకు దూరం కావాల్సి వస్తోంది. స్థానిక కళాశాలల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కింద మాకు ఇష్టమైన బైపీసీ కోర్సు నిర్వహించడం వల్లే బంధువుల ఇంటి వద్ద ఉండి చదువుకుంటున్నా. సత్వరమే ప్రభుత్వం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉర్దూ మాధ్యమం అన్ని కోర్సులకు అనుమతినిచ్చి, అధ్యాపకుల భర్తీ చేయాలి.

కనీస సౌకర్యాల కరవు



- షేక్ యాసర్‌హమ్మద్, బైపీసీ, ద్వితీయ సంవత్సరం, సిర్పూరు(టి)

స్థానిక కళాశాలలో ఉర్దూ మాధ్యమం బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నా. కనీస సదుపాయాలు లేవు. ఒకే గదిలో బైపీసీ, ఎంపీసీ గ్రూపుల విద్యార్థులు ఇరుగ్గా, అసౌకర్యాల మధ్య చదువుకుంటున్నాం. పలు సబ్జెక్టులకు అధ్యాపకులు కూడా లేక పోవడంతో మేమే ఆ సబ్జెక్టులను చదువుకుంటున్నాం. సత్వరమే మంత్రి హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉర్దూ మాధ్యమంలోని అన్ని కోర్సులను నిర్వహణ చేపట్టాలి.

ప్రభుత్వం నుంచి ఆ కోర్సులకు అనుమతి రాలేదు

- రవీందర్ ప్రిన్సిపల్

ఈ ఏడాది కూడా ఉర్దూ మాధ్యమంలోని బైపీసీ, ఎంపీసీ కోర్సుల నిర్వహణకు అనుమతి ఇంకా రాలేదు. దీంతో సెల్ఫ్ ఫైనాన్స్ కమిటీ ఆధ్వర్యంలో బైపీసీలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాం. కమిటీ ఆధ్వర్యంలో డిపాజిట్ కూడా చేశాం. ఉన్నతాధికారుల దృష్టికి ఈ కోర్సుల అనుమతి అత్యవసరంగా పలు మార్లు వివరించాం.

శుభ్రతతోనే నులిపురుగుల వ్యాధిని నివారించవచ్చు

★ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుబ్బరాయుడు

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత శుభ్రతను పాటిస్తేనే నులి పురుగుల వ్యాధిని నివారించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుబ్బరాయుడు పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఉదయం డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎంహెచ్‌ఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మీజిల్స్ రూబెల్లా టీకాల గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సీతారాం, జిల్లా మాస్ మీడియా అధికారి సుబ్రమణ్యం, కార్యాలయ సిబ్బంది విశ్వేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌ఓ సుబ్బరాయుడు

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంలో రుణాలు పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి కొత్త పరిశ్రమలు నెలకొల్పడం కోసం రుణాలు పొందడానికి 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను అంతర్జాలంలో నమోదు చేసుకోవాలన్నారు. తయారీ రంగం కింద గరిష్ఠ వ్యయం రూ.25 లక్షలు, సర్వీసు రంగం కింద రూ.10 లక్షలు రుణం పొందవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రాజెక్టు వ్యయంలో 25 నుంచి 35 శాతం, పట్టణ ప్రాంతంలో 15 నుంచి 25 శాతం వరకు మార్జిన్ మనీ పొందవచ్చన్నారు. జనరల్ కేటగిరి అభ్యర్థులు 10 శాతం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, పీహెచ్‌సీ, మహిళా కేటగిరి కింద 5 శాతం సొంతంగా పెట్టుబడి పెట్టాలన్నారు. పీఎంఈజీపీ పథకాన్ని పొందే అభ్యర్థులు అంతర్జాలం(డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. కేవీక్ఆన్‌లైన్. జీఓవీ. ఇన్ లేదా పీఎంఈజీపీఈ పోర్టల్)లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతర్జాలంలో నమోదు చేసిన దరఖాస్తు ఫారంతో పాటు ఇతర ధ్రువపత్రాలను ఈ నెల 19 సాయంత్రం 5.00 గంటలలోపు కలెక్టరేట్‌లోని జిల్లా పరిశ్రమల కార్యాలయంలో అందజేయాలన్నారు.

సరస్వతి విద్యా ప్రశస్తి ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : పదో తరగతి, ఇంటర్, డిప్లొమో, డిగ్రీ, పీజీ వృత్తి విద్యా కోర్సు పరీక్షల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు వారి ఉన్నతికి ప్రభుత్వం మంజూరు చేయనున్న సరస్వతి విద్యా ప్రశస్తి ఉపకార వేతనం కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మారుతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు ఆయా విద్యాసంస్థల నుంచి ప్రతిభ, ఇతర ధ్రువపత్రాలు జతపరచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు కళాశాల కార్యాలయంలోని సిబ్బందిని సంప్రదించాలని ప్రిన్సిపల్ వివరించారు.

ఆసిఫాబాద్

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

కెరమెరి, న్యూస్‌టుడే: కెరమెరి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మురుగు కాలువల నుంచి తీసిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. పంచాయతీ కార్యదర్శి బుర్స పోచయ్య మాట్లాడుతూ చెత్తను మురుగు కాలువల్లో వేయకూడదని, కాలవలను పూర్తిగా మూసివేయకూడదన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



భీంపూర్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, సర్పంచి

మరుగుదొడ్లను నిర్మించి వినియోగించుకోవాలి

నార్నూర్, న్యూస్‌టుడే : ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి వినియోగించుకోవాలని ఎంపీడీఓ భుక్యా శివ్‌లాల్ సూచించారు. ఆయన గురువారం మండలంలోని భీంపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రభుత్వం ఒక మరుగుదొడ్డికి రూ.12 వేలు ఇస్తోందన్నారు. అధికారులు పరిశీలించి రెండు దఫాలుగా బిల్లులు చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ మండల అభియంత రొడ్డ శ్రీనివాస్, సర్పంచి రాథోడ్ రాజునాయక్, నాయకులు జాధవ్ కైలాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నార్నూర్, న్యూస్‌టుడే : నార్నూర్ మండల ఇందిరా క్రాంతిపథం సరస్వతి మండల సమాఖ్య ఎన్నికలు గురువారం నిర్వహించినట్లు ఏపీఎం గురుచరణ్ తెలిపారు. మండలాధ్యక్షురాలిగా కనక గాజుబాయి (ధన్నుగూడ), ప్రధాన కార్యదర్శిగా ఆత్రం రాధాబాయి (గంగాపూర్), కోశాధికారిగా చునార్కర్ నిర్మలాబాయి (నార్నూర్), ఉపాధ్యక్షురాలిగా రాథోడ్ సారజాబాయి (రాజులగూడ), సహ కార్యదర్శులుగా దుర్గే లక్ష్మీబాయి (కొత్తపల్లి)లను వివిధ గ్రామాల వీఓ గ్రూపుల అధ్యక్షులు ఎన్నుకున్నారని ఆయన అన్నారు. ఈ ఎన్నికలు డీపీఎం జాధవ్ శేషారావు, క్లస్టర్ డీఎంజీ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహిం చామన్నారు. కార్యక్రమంలో సీసీలు ఉత్తమ్ రాథోడ్, సంతోష్, రాథోడ్ సంతోష్, సిబ్బంది మోహన్ ఆడే, బాదిరావు తదితరులు పాల్గొన్నారు.

జైనూరులో..

జైనూరు, న్యూస్‌టుడే : ఇందిరక్రాంతి పథం జైనూరు మండల మహిళ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో డీపీఎం గోవింద్‌రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీఎం అశోక్ పేర్కొన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఆత్రం పారుబాయి, ఉపాధ్యక్షురాలిగా ఆర్క పుల్లబాయి, కార్యదర్శిగా పుల్లబాయి, కోశాధికారిగా చింతల స్వరూప, సహాయ కార్యదర్శిగా పద్మ ఎన్నికైనట్లు వివరించారు.



చెత్త తరలించే సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

సద్వినియోగం చేసుకోవాలి

కెరమెరి: గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్తను తీసుకెళ్లడానికి ప్రభుత్వం పంపిణీ చేసిన సైకిళ్లను (మూడు చక్రాల) సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాచర్ల గణేష్, జడ్పీటీసీ సభ్యుడు అబ్దుల్‌కలాం అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి మంజూరైన 30 సైకిళ్లను ఆయా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. గ్రామాల్లోని చెత్తను డంపింగ్‌యార్డులో రోజువారీగా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో వేణు, ఈవోపీఆర్డీ అశోక్, సర్పంచి భీము, ఉప సర్పంచి యూనుస్, పీఎస్ బుర్స పోచయ్య తదతరులు పాల్గొన్నారు.

ఎదుగుదల లోపిస్తోంది..

● ముఖం చాటేసిన వర్షాలు.. ● వాడిపోతున్న పంటలు ● ఆందోళనలో రైతులు

వాంకిడి, న్యూస్‌టుడే

ఆరుగాలం కష్టించి పని చేసే రైతన్నకు ఏటా ఏదో విధంగా కష్టాలు తప్పడం లేదు. అతివృష్టి, అనావృష్టిలతో దిగుబడి రాక, దిగుబడులు వచ్చినా గిట్టు బాటు ధర లభించక నష్టాల్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతేడాది ఆశించిన దిగుబడులు రాకపోయినప్పటికీ పత్తికి గిట్టుబాటు ధర లభించింది. దీంతో ఈ ఏడాది రైతులు రెట్టింపు ఉత్సాహంతో అత్యధికంగా పత్తి పంటను వేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు విత్తుకున్నారు. మొలకలు మొలకెత్తిననంతరం వర్షాలు ముఖం చాటేయడంతో ఎదుగుదల లోపించింది. వర్షాలు రాకపోగా ఎండలు వేసవి తలపించేలా ఉండడంతో మొలకెత్తిన మొక్కలు వాడిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆసిఫాబాద్ నియోజవర్గంలోని మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

ఈ ఏడాది ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని మండలాల్లో కంది, జొన్న, పెసర పంటలతో పాటు అత్యధికంగా పత్తిని సాగు చేశారు. గతేడాది కంది పంటను వేసుకోగా కంది క్వింటాలుకు రూ.3500లు ధర లభించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. దీంతో ఈ ఏడాది కంది విస్తీర్ణం తగ్గగా పత్తి విస్తీర్ణం పెరిగింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురవటంతో చాలా మంది రైతులు విత్తనాలు జూన్ మొదటి వారంలోనే విత్తుకున్నారు. ఆనక కొద్దిపాటి వర్షాలు రాగా పూర్తిస్థాయిలో పత్తితో పాటు స్వల్ప విస్తీర్ణంలో ఇతర పంటలను వేసుకున్నారు. విత్తనాలు మొలకెత్తి ఎదిగే సమయంలో వర్షాలు ముఖం చాటేశాయి. గత 20 రోజులుగా వర్షాలు కురవకపోవటం, మరో వైపు వేసవిని తలపించే ఎండలు ఉండడంతో మొక్కల్లో ఎదుగుదల లోపించింది. ఎండల తీవ్రతకు మొక్కలు వాడిపోయే దశకు చేరుకున్నాయి. పూర్తి స్థాయిలో వర్షాలు కురిసినట్లయితే ఈ పాటికే నడుము ఎత్తు వరకు మొక్కలు పెరిగేవి. వర్షాభావ పరిస్థితులతో మొక్కలు మోకాలి ఎత్తును దాటలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పంట దిగుబడులు రాక నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కుమురం భీం ప్రాజెక్టు కాలువ నుంచి ఆయిల్ ఇంజిన్లతో నీటి తడులిస్తున్న వైనం..

నియోజవర్గంలో పత్తి, కంది, ఇతర పంటల సాగు వివరాలు హెక్టార్లలో

మండలం	పత్తి	కంది	ఇతర పంటలు
వాంకిడి	9634	1060	650
ఆసిఫాబాద్	8115	3054	1825
తిర్యాణి	2769	1631	540
రెబ్బెన	3938	436	1540
కెరమెరి	7429	1393	800
జైనూర్	5524	1046	500
సిర్పూర్‌యు	4214	1542	750

వరుణుడి కరుణ కోసం పూజలు

వర్షాలు ముఖం చాటేయడంతో నియోజవర్గంలోని మండలాల్లో ఎక్కడ చూసినా రైతులు వరుణ దేవుని కరుణ కోసం చేస్తున్న పూజా దృశ్యాలే కన్పిస్తున్నాయి. వాన దేవుడు కరుణించాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కనిపించిన దేవుడిని మొక్కుతున్నారు. ఆలయాల్లో ఊరేగింపుగా రైతులు బిందెలతో నీటిని తీసుకువచ్చి ఆలయాల్లో విగ్రహాలకు జలాభిషేకాలు చేస్తున్నారు. వర్షాలు కురిసేందుకు కప్పతల్లి ఆటలు ఆడి, ఆలయాల్లో ప్రత్యేక భజన కార్యక్రమాలు చేపడుతున్నారు.



ఎదుగుదల లోపించిన పత్తిపంట

నీటి తడులిచ్చేందుకు భగీరథ ప్రయత్నాలు

వర్షాలు లేకపోవటంతో ఆర్థికంగా ఉన్న రైతులు పంటలను కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకుంటున్నారు. వాంకిడి మండలం గుండా కుమురం భీం కాలువ వెళుతుండడంతో సమీప రైతులు ఆయిల్ ఇంజిన్లను అమర్చుకుని నీటి తడులిచ్చేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. కాలువకు దగ్గరగా ఉన్న రైతులు వినియోగిస్తుండగా దూరంగా ఉన్న వారికి నిరాశే మిగిలింది. మిగతా మండలాల్లో రైతులకు నీటి వనరులు లేకపోవటంతో దేవుడిపైనే భారం మోపి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.

పత్తి పంట వాడిపోకుండా నీటి తడులిస్తున్నా

- మసినె గోవింద్, రైతు వాంకిడి



సకాలంలో వర్షాలు పడ్డాయన్న ఆనందంతో పత్తి, సోయా బీన్ పంటలు వేశాను. నాలున్నర ఎకరాల్లో పత్తి పంట వేయగా, అర ఎకరంలో సోయాబీన్ పంటను వేసుకున్నాను. మొదట్లో వాతావరణం అనుకూలించినా ప్రస్తుతం ఇరవై రోజులుగా వర్షాలు రాకపోవటంతో మొక్కలు వాడిపోతున్నాయి. దీంతో చేసేదీ లేక కుమురం భీం ప్రాజెక్టు నీటిని ఆయిల్ ఇంజిన్‌తో మళ్లించి వాడుకుంటున్నాను.

ఇంతటి పరిస్థితి ఏనాడూ చూడలేదు

- మండోరె భీంరావు, రైతు, కోమటిగూడ



వర్షాకాలంలో ఇంతటి దుర్భర పరిస్థితిని ఏనాడూ చూడలేదు. ఏటా ఆగస్టులో వర్షాలు విస్తారంగా కురిసేవి. ముసురు పట్టి ఇళ్ల నుంచి రెండు మూడు రోజులు ఇళ్ల నుంచి వెళ్లే పరిస్థితి ఉండేది కాదు. మొక్కలు మొలకెత్తినా వర్షాలు లేక వాడి పోతూ, ఎదుగుదల లోపిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే పత్తి రైతుకు నష్టాలు తప్పవు.

లక్షలు పోశారు.. లక్ష్యం మరిచారు

★ రక్షణ లేక ప్రమాదకరంగా వంతెన

కెరమెరి, న్యూస్‌టుడే : కెరమెరి మండలంలోని బోరిలాల్‌గూడ వంతెన నిర్మాణం ఈ మధ్యనే పూర్తి చేశారు. కాని వంతెన ఇరువైపుల కట్టే అప్రోచ్ నిర్మాణం నాసిరకంగా కట్టడంతో వారం రోజలకే పగుళ్లు ఏర్పడ్డాయి. చిన్న వర్షానికే కొట్టుకొని పోయే అవకాశం లేకపోలేదు. దానికితోడు వంతెన మలుపు వద్ద ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. ఎలాంటి హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ విధంగా జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రమాదకరంగా మారిన వంతెన



నాసి రకం అప్రోచ్ నిర్మాణం వారం రోజులకే పగుళ్లు

నేడు సరస్వతీ విద్యా మందిర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం

నార్నూర్: నేడు స్థానిక శ్రీసరస్వతీ విద్యా మందిర్‌లో నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విద్యాలయ ప్రధానాచార్యులు బింగి మల్లేష్ కోరారు. ఉదయం 10.30 ని.లకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని లక్ష్మీదేవి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.



ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ భౌమిక్

ఓటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన

ఆసిఫాబాద్ పట్టణం, న్యూస్‌టుడే : అర్హత గల పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆసిఫాబాద్ తహసీల్దార్ భౌమిక్ అన్నారు. గురువారం స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఓటింగ్ విధానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ విష్ణు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్

నేడు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం

కెరమెరి, న్యూస్‌టుడే : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో మల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూబెల్లా టీకాతో పాటు సీసీఈ రికార్డుపై అవగాహన కల్పిస్తామన్నారు.

పరిశుభ్రతతో నులిపురుగు దూరం



విద్యార్థినులకు మాత్రలందిస్తున్న వైద్యురాలు నాగమణి

కెరమెరి, న్యూస్‌టుడే : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో నులిపురుగులను దరిరాకుండ చేసుకోవచ్చని వైద్యురాలు నాగమణి అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల సంబంధించిన మాత్రలు విద్యార్థులకు ఇచ్చారు. మండలంలో 11852 మందికి 11568 మంది విద్యార్థులకు మాత్రలు ఇచ్చామన్నారు. పర్యవేక్షకుడు సోము, ప్రత్యేకాధికారి మీనాకుమారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్: నులిపురుగుల మాత్రలను విద్యార్థులంతా వేసుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు రూపావతి పుష్కర్ సూచించారు. గురువారం స్థానిక కస్తూర్బా ఆరోగ్య వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని ఆమె విద్యార్థినులకు మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే వైద్యాధికారులు డా. బి.నరేష్, శ్రీవాణి, కేజీబీవీ ఎస్ఓ సంగీత రాథోడ్, జూ.కళాశాల ఎన్‌సీసీ సమన్వయకర్త బాలాజీ కాంబ్లే, వైద్య సిబ్బంది హెచ్ఈఓ నాందేవ్, పర్యవేక్షకుడు చహ్వాణ్ చరణ్‌దాస్, హెచ్ఏలు రాజేశ్వర్, సాయన్న, ఏఎన్ఎం సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

గాదిగూడ (నార్నూర్): పిల్లల పొట్టల్లో ప్రమాదకరంగా తయారయ్యే నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని సాంగ్వి పాఠశాల ఉపాధ్యాయుడు మేస్రం శేఖర్ అన్నారు. ఆయన గురువారం గాదిగూడ మండలంలోని సాంగ్వి పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేశారు. స్థానిక సర్పంచి మేస్రం లచ్చుపటేల్, గ్రామస్థులు దేవ్‌రావు, జంగు, బాదిరావు, కిషన్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

వాంకిడి: జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నులి పురుగు నివారణ మందులను పంపిణీ చేశారు. వెల్గి ఆశ్రమ పాఠశాలలో తహసీల్దార్ మల్లికార్జున్, స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి శ్రీనివాస్‌లు విద్యార్థులకు మందులు మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జైనూరు: నులి పురుగుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి సాగర్ పేర్కొన్నారు. నులి పురుగుల నివారణ జాతీయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించారు. మండలంలోని పట్నాపూర్, జామ్ని, పవుర్‌గూడ, పానపటార్ తదితర ఆశ్రమోన్నత పాఠశాలల్లో నులిపురుగు వ్యాధి లక్షణాలు ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన వైద్య చికిత్సలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకులు లక్ష్మికుమారి, కిశోర్, రమేశ్, భరత్, వినోద్, జీవన్, సుస్మిత, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెనలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారి మురళీధర్ నులి పురుగు నివారణ మందులు వేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు మందులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఆరోగ్య పర్యవేక్షకుడు సంతోష్, ఆరోగ్య పర్యవేక్షకురాలు పావని, హెల్త్ అసిస్టెంట్లు కమలాకర్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



నార్నూర్ కస్తూర్బా విద్యార్థినులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రూపావతి పుష్కర్



విద్యార్థినికి నులిపురుగు నివారణ మందు మింగిస్తున్న తహసీల్దార్ మల్లికార్జున్

రక్షణ చర్యలు చేపట్టాలి

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: మండలంలో కొన్ని ప్రాంతాల్లో పత్తి పంటలో గులాబి రంగు పురుగులు ఆవరిస్తున్నాయని.. దీని నుంచి రక్షణ కోసం రైతులు సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ పేర్కొన్నారు. గులాబి రంగు పురుగు చాలా ప్రమాదకరమైందన్నారు. పంటను పూర్తిగా దెబ్బతీసి రైతుకు తీవ్ర నష్టాన్ని కల్గిస్తుందన్నారు. దీనిని గుర్తించేందుకు.. పూత దశలో ఉన్న పంటలో పువ్వు విచ్చుకోకుండా గుడ్డి పువ్వుగా మారుతుందన్నారు. ప్రతీ 100 పూలలో 10 పూలు గుడ్డి పూలుగా మారితే వెంటనే తెంచి నాశనం చేయాలన్నారు. ఎకరాలకు 8-10 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నివారణ చర్యలు..

★ వేప నూనె 1500 పీపీఎం ఎకరాకు 200 లీటర్ల నీటిలో లీటర్ నూనె కలిపి పిచికారీ చేయాలి.

★ ప్రొఫెనోపాస్ 450 మి.లీ. మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాలో పిచికారీ చేయాలి.

★ థైయోడికార్బ్ 300 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాలో పిచికారీ చేయాలి. సందేహాలుంటే వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ, ఏఓలను సంప్రదించాలన్నారు.

స్వయం సహాయక సంఘాలు పొదుపుపై దృష్టి సారించాలి

★ ఏపీడీ గోవింద్‌రావు

జైనూరు, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘాలు ఆర్థిక బలోపేతానికి పొదుపుపై దృష్టి సారించాలని ఐకేపీ డీపీఓ గోవింద్‌రావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని స్వయం సహాయక సంఘాల సభ్యులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కృషి ఏపీఎం మాధవి, ఏపీఎం అశోక్, సీసీలు ఈశ్వర్, సంజీవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం గోవింద్‌రావు

రేపు ఎస్టీయూటీఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ఆసిఫాబాద్ పట్టణం: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఎస్టీయూ 70 వసంతోత్సవాలు, జిల్లా కౌన్సిల్ సమావేశం ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి రవీందర్, పూర్కా మానిక్‌రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో మధ్నాహ్నం 3 గంటలకు నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ఆసిఫాబాద్ : ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో వాజీద్ మృతి చెందాడు. ఆయన కుటుంబానికి గురువారం మండల యువజన సంఘం ఐకాస ఆధ్వర్యంలో రూ.6500 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సభ్యులు ప్రతాప్ కుమార్, అనుమాండ్ల సాయికృష్ణ, అమర్, రాకేశ్, సాయి, రాజ్‌కుమార్, ఖాజా మోయినొద్దిన్, సంజీవ్, రాజేందర్‌లు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న యువజన సభ్యులు

ఆశ్రమ పాఠశాల తనిఖీ

వాంకిడి, న్యూస్‌టుడే : మండలంలోని వెల్గి గిరిజన ఆశ్రమ పాఠశాలను గురువారం తహసీల్దార్ మల్లికార్జున్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరకుల గది, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు కన్నకుమారును విద్యార్థుల వివరాలు, సిబ్బంది, భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పట్టిక ప్రకారం భోజనం వండి పెట్టాలని, వండేటప్పుడు ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. తనిఖీ సందర్భంగా పాఠశాలలో ఏఎన్ఎం రమాదేవి విధులకు గైర్హాజరు అయ్యారు. తనిఖీలో తేలిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ మల్లికార్జున్



వాంకిడిలో రాస్తారోకో చేపడుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టొద్దంటూ రాస్తారోకో

వాంకిడి: పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును పెట్టొద్దంటూ గురువారం మండల కేంద్రంలో నేతకానికుల హక్కుల పోరాట సమితి, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై బైఠాయించారు. దీంతో ఇరుపక్కల వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్ మాట్లాడారు. అంబేడ్కర్ సంఘనాయకులు విలాస్, విఠల్, హిరిషన్,రమేష్, దుర్గం తిరుపతి, మహాత్మా దేవాజీ, ఉప్రె రోషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

రెబ్బెన, న్యూస్‌టుడే : ప్రభుత్వ విద్యా రంగంలోని సమస్యలను పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నిరంతర ఉద్యమాలు చేయనున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్ తెలిపారు. గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవనంలో గురువారం ఏఐఎస్ఎఫ్ గోలేటి పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకరావాల్సి అవసరం ఎంతైన ఉందన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి పూదరి సాయికిరణ్, మండలాధ్యక్షుడు ఎం.మహిపాల్, కార్యదర్శి పర్వతి సాయికుమార్, గోలేటి అధ్యక్షుడు పడాల సంపత్, కార్యదర్శి జాడి సాయికుమార్, నాయకులు రాజ్‌కుమార్, రాజేష్, కృష్ణ, కిరణ్, సంజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్

రోగులకు అల్పాహారం పంపిణీ

ఆసిఫాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు స్థానిక సంఘసేవ యువజన సంఘం వారు అల్పాహారాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం కొనసాగించారు. దాతల సహకారంతో ఏడాది కాలంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వైద్యుడు యాదగిరి, సంఘసేవ యువజన సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జంజిరాల సంజీవ్‌కుమార్, రాపర్తి కార్తీక్‌లతో పాటు ప్రతినిధులు జి.సాయి, డి.రాజేశ్వర్, కె.సాయి, టి.రాజేశ్, జె.అనిల్, కె.అజయ్, జి.వినీత్, శివ, యువజన జేఏసీ సభ్యులు మొయిన్, పి.రాజేష్, ఎల్.రాజేందర్, అమర్ పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

తిర్యాణి, న్యూస్‌టుడే : బడిఈడు పిల్లలు బడిలో ఉండేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రెబ్బెన సీఐ మదన్‌లాల్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇన్‌ఛార్జి ఎంపీడీఓ రఫీక్ హైమద్, ఎంఈఓ శంకర్, తిర్యాణి ఎస్సై శ్రీనివాస్, ఎంపీపీ హనుమాల్ల లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు వెడమ కమల, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉపాధ్యాయులు, గ్రామ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు బీట్ అధికారులపై వేటు

ఖానాపూర్ గ్రామీణం: మండలంలోని మందపల్లి, ఎక్బాల్‌పూర్ అటవీ బీట్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసినట్లు ఎఫ్‌డీఓ రవీందర్ రాథోడ్ తెలిపారు. ఇటీవల విజిలెన్సు డీఎఫ్ఓ రాజశేఖర్ అటవీప్రాంతాలను పరిశీలించారని, ఈరెండు బీట్‌ల పరిధిలో ఎక్కువగా అడవి నరికివేతకు గురవడాన్ని గమనించిన డీఎఫ్ఓ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇద్దరు బీట్ అధికారులపై వేటు వేసినట్లు తెలిపారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, సెల్: 99593 98108 (నో ఛార్జెస్).

ప్లాస్టిక్ హైడ్రాలిక్ & ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు, నెలకు అత్యధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సత్యదేవ ప్లాస్టిక్స్, ✆ 77994 19487.

మీఇంట్లోనే ఉంటూ, మీ పనులకు ఆటంకం కలుగకుండా అందం/ ఆరోగ్యంకు సంబంధించిన పార్ట్/ ఫుల్‌టైం చేస్తూ సంపాదించుకోవచ్చు. M/ F సంప్ర॥ గంగాధర్. ✆: 8978519842.

EDUCATION

Limra Infosys Computer Education 50% Off. Tally GST, PGDCA, DTP, Multimedia, C,C++ Etc. Netaji Chowk, ADB. ✆: 9533850123.

B.ED, T.T.C, Ag Bsc Seats కలవు. Sri Vidya Education, Manchiryal Cell: 99123 47751.

HEALTH CARE

మీ ఇంట్లో త్రాగుడుకు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర: 96660 70552, 96664 91238.

+ డాక్టర్ విజిట్ +
న్యూరో ఫిజిషియన్
తేది : 13-08-2017 ఆదివారం
ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు.
తలనొప్పి, కండరాల జబ్బులు, ఫిట్స్, పక్షవాతం, నరాల బలహీనత, మూతి వంకర, మెడనొప్పి, తల తిరగడం, వెన్నునొప్పి, వణుకు మొదలగు సమస్యల నివారణకు సంప్రదించండి.
న్యూరో ఫిజిషియన్
డా॥ శరవణకుమార్ దేవులపల్లి
MD, DM
న్యూరాలజీ USA, గారు
అందుబాటులో ఉంటున్నారు.
ఫోన్ ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోగలరు.
మా వద్ద : EEG, NCS, ENMG, LAB
మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటీ, మంచిర్యాల
Cell : 73309 935 07, 94946 16108

REAL ESTATE

PLOT FOR SALE

వరంగల్ హైవే బీబీనగర్, నిమ్స్, రైల్వే Hub దగ్గరలో కే॥ 2.77 లక్షలకే అన్ని డె॥తో చుట్టూ 10 అడుగుల గోడతో 24 శ్రీగంధం మొక్కలతో ప్లాట్స్: 9246117999

మైనేని డెవలపర్స్ వారి తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్టకు ఆనుకొని DTCP అప్రూవ్డ్ గే॥కమ్యూనిటీ లేఅవుట్‌లో ప్లాట్లు 75% లోన్, స్పా॥రి॥& EMIతో. ✆ 7396241418.

JOBS

Wanted Lady Receptionist Cum Assistant In THIRUMALA DENTAL CARE, MANCHERIAL. Timings 9: 30am To 8:30pm Ph:9603961472.

Wanted Relationship Manager For Life Insurence Company Qly: Any Degree+2years Any Sales Experiance, Salary: 18000-25000/-, + Inct. Cell: 80748 40929.

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

"డైరెక్టుజాబ్" నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000 - 16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా/ లేకున్నా 9966310431/ 9010137634.

SBI Life నిర్మల్ బ్రా. అడ్వైజర్లు కావలెను. అర్హత : 30 సం॥ నిండి, 10 పాసై, పాన్ కార్డు ఉన్నవారు, గృహిణులు, వ్యాపారస్తులు, రి. ఉద్యోగులు. 9010498765.

Wisdom High School మెట్‌పల్లి పట్టణంలో గల విజ్‌డమ్ హై స్కూల్‌లో 6th to 10th Class తెలుగు బోధించుటకు అర్హత అనుభవం కలిగిన టీచర్ కావలెను. సంప్రదించండి. 94405 25432, 94404 45554.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

ఆదర్శ మారుతి కార్ల షోరూం: ఆదిలాబాద్, నిర్మల్‌లో పనిచేయుటకు Showroom Executives (5), Team Leaders (5), Insurance Executives (5) కావలెను. సాలరీ: 6000-9000/-. సంప్రదించగలరు. ✆ 92475 92212.

మంచిర్యాల పట్టణంలో అనుభవం గల ల్యాబ్ టెక్నిషియన్స్ మరియు GNM సిస్టర్స్ కావలెను. జీతం: 5,000 to 10,000 ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించగలరు. ప్రియదర్శిని హాస్పిటల్ మంచిర్యాల్.

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రకాష్ హ్యుండయ్ కారు షోరూంనందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సం॥ ✆ : 9052114448.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

మంచిర్యాల బైపాస్‌రోడ్ లక్ష్మి టాకీస్ దగ్గర వంటపని ఇంటిపని చేయుటకు పూర్తి సమయం కేటాయించగల ఎటువంటి బాదరాబందీ లేని 20-45 సం ఆడమనిషి కావలెను. ఫోన్: 9492985858.

మా అకాడమి కొరకు అనుభవం కలిగిన వార్డెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (Male+Unmarried) అర్జెంటుగా కావలెను. Qly: ఎదైనా డిగ్రీ. తేజస్ డిఫెన్స్ అకాడామి కరీంనగర్. సెల్: 81063 10960.

ప్రముఖ Shine Money Company AASMAA Securities యొక్క Franchise కొరకు అన్ని మండలాల యందు vecancies కలవు. (Equity, Commadity, Currency). సంప్ర: 85559 31456.

అన్ని మండలాల నుండి Star Health Insurance కంపెనీలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. RMP Doctors, LIC Agent Rtd Employees అందరు అర్హులె. సంప్ర: 90591 29254.

ఇంద్రప్రభ దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను. Cell: 73868 76834, 91337 19382.

మంచిర్యాలలోని పార్థడెంటల్ హాస్పిటల్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అర్హత: డిగ్రీ/పి.జి బైక్ తప్పనిసరి. Cell: 08736-253330, 98854 65226.

ప్రముఖ జాన్‌డియర్ ట్రాక్టర్ షోరూం నెన్నల్, భీమిని మరియు వేమన్‌పల్లి మండలాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన వేతనం. ✆ 80966 63432.

మంచిర్యాల పట్టణంలోని A1 లాడ్జ్‌లో పనిచేయుటకు మేనేజర్స్ మరియు రూంబాయ్స్ కావలెను. Cell: 78937 94093.

SWAS **సంస్థ** నందు జాబ్ చేయుటకు స్త్రీ/పు లు కావలెను. వయస్సు: 20-35 సం॥లోపు. Q : డిగ్రీ, జీ : Rs. 10,000/-. సంప్ర : 8790549373, 8790549779.

WANTED JOB

ప్రముఖ Shara గ్రూప్ ఆఫ్ కంపనీలో మన జిల్లాలో పర్మినెంట్ ఉద్యోగాలు. నో ఫీజు, ఫ్రీ రూం. అ: 10th ఆపైన, వ: 18 to 26 సం॥లోపు వారు. 79811 66439, H.No. 19-2-70, MNCL 99892 14893.

MARKETING / SALES

యాదగిరిగుట్ట HMDA మా నూతనవెంచర్‌లో మార్కెటింగ్‌కు టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ M/F, Rtd/Pvt. గృహిణులకు ఆదాయం. హబ్సిగూడ. ✆ 8008152222/ 9849311600.

FACULTY / TEACHERS

Wanted Well Experienced Candidates & Faculty to work in a Reputed Junior College, Nirmal. 1) Administrative Officer - Academic Experience, 2) Electrical Technician - B.Tech (E.E.E), 3) Computer Science - M.C.A., B.Tech (C.S.E), M.Sc. (Comp.), 4) Tailoring & Embroidering - Diploma / ITI, M.Sc. (Home Sci.) 5) Computer Operator - (Any Degree). Attractive Salary. Contact: 86880 38485, 93900 08888.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

To Book your Classified Advertisements
GST 5% Applicable
Please Call:
✆: 99590 97634, 99496 14363
80084 99968, 80085 13430

కిడ్నీ వ్యాధి బాధితులను ఆదుకుంటాం

- ✦ గ్రామస్థులకు పునరావాసం కల్పించి రెండు పడక గదుల ఇళ్లు కట్టిస్తాం
- ✦ ఉచిత వైద్యం అందించి కిడ్నీ వ్యాధి నుంచి రక్షిస్తాం
- ✦ జిల్లా పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

లింగాపూర్ (సిర్పూర్(యు), న్యూస్‌టుడే: లింగాపూర్ మండలంలోని లొద్దిగూడ గ్రామంలో కిడ్నీ బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా పాలనాధికారి చంపాలాల్, ఎమ్మెల్సీ సతీష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో గ్రామానికి చేరుకొని అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పెద్ద మంగులాల్ తమ సమస్యలను అధికారులకు వివరిస్తూ.. తమకు ఇక్కడి నుంచి వేరే చోటికి పునరావాసం కల్పించాలని కోరారు. గ్రామంలో ఇప్పటికే కిడ్నీ వ్యాధితో 60 మంది చనిపోగా ఇంకా మృత్యువాత పడుతున్నారని అంటున్నారు. ప్రాణాలను రక్షించుకోవడానికి కొంత మంది వలస వెళ్లారని తెలిపారు. పాలనాధికారి చంపాలాల్ మాట్లాడుతూ లొద్దిగూడ గ్రామంలో ఈ నెల 5న నిమ్స్ వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 19 మంది కిడ్నీ వ్యాధిగ్రస్థులను గుర్తించామన్నారు. ప్రభుత్వం తరఫున వారికి హైదరాబాదులో ఉచితంగా వైద్య సేవలు అందించి కిడ్నీ వ్యాధి నుంచి రక్షిస్తామన్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు ప్రభుత్వమే ఖర్చులు భరిస్తుందన్నారు. కిడ్నీ బాధితులపై సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిమ్స్ ఆసుపత్రిలో ఒక వార్డుని కేటాయించారన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో కిడ్నీ వ్యాధితో మరణించిన కుటుంబాలను చూస్తే బాధేస్తోందన్నారు. గ్రామంలో ఉన్న 50 కుటుంబాల కోసం అయిదెకరాల స్థలం కొనుగోలు చేసి పునరావాసం కల్పిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ సతీష్ మాట్లాడుతూ గ్రామస్థులకు పునరావాసం కల్పించి 50 కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎక్కువ మంది కీళ్ల, నడుము నొప్పులకు సంబంధించిన మందులు అధిక మోతాదులో వాడటం వల్ల కిడ్నీ సమస్య వచ్చిందని వైద్య పరీక్షల్లో వెల్లడైందన్నారు. వైద్యులను సంప్రదించకుండా మందులు వాడకూడని తెలిపారు. వంజారీగూడ గ్రామంలో కూడ వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్థులను కాపాడుతామన్నారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కనక యాదవ్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటరమణ, తహసీల్దార్ బాబుసింగ్, తెరాస నాయకులు భగవంత్‌రావు, గణపత్ నాయక్ తదితరులు ఉన్నారు.


లొద్దిగూడ గ్రామస్థులతో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి చంపాలాల్


సమావేశానికి హాజరైన గ్రామస్థులు, కిడ్నీ బాధితులు

లింబుగూడెం ఉపాధ్యాయుడిపై గ్రామస్థుల ఫిర్యాదు

సిర్పూరు(టి), న్యూస్‌టుడే: మండలంలోని లింబుగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలకు రావడం లేదని గ్రామస్థులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మజర్ హుస్సేన్ విలేకరులకు తెలిపారు. గురువారం లింబుగూడెం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, తల్లితండ్రుల కమిటీ సభ్యులతో పాటు పాఠశాలలో విధులు నిర్వహించే విద్యా వలంటీర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. లింబుగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు గత కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ మజర్ హుస్సేన్ తెలిపారు. ఈ విషయంపై మండల విద్యాధికారితో పాటు జిల్లా అధికారులకు నివేదికలు పంపించినట్లు పేర్కొన్నారు. ఎంఈఓ ఆడె ప్రకాష్ మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన నివేదికను పరిశీలించి విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయునిపై క్రమ శిక్షణ చర్యలు చేపట్టడానికి జిల్లా అధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు.

ముందు జాగ్రత్తే మందు

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : పిల్లల పొట్టలో తిష్ఠ వేసి, పోషకాలను ఆరగిస్తూ, ఆరోగ్యాన్ని హరించే నులిపురుగులపై ఏ మాత్రం నిర్లక్ష్యం తగదని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సునీల్‌రావు అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా పట్టణంలో వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎఫ్‌ఓ రవి ప్రసాద్, వైద్యులు రజిత, పవన్, డీపీఎంఓ మధుసూధన్, యూడీసీ నియాజ్, సిబ్బంది చంద్రయ్య, పాఠశాల పీడీ వేణుగోపాల్, ఎఎన్ఎంలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

★ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మసీదు ఇమాముల్, మైనార్టీ నాయకులతో రుబెల్లా వ్యాధిపై డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సునీల్‌రావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వైద్యులు విద్యావతి, విక్రమ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు మందులు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, డీఎఫ్‌ఓ, తదితరులు

ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

లింగాపూర్(సిర్పూర్(యు)), న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ జిల్లా అధ్యక్షుడు ఆత్రం సక్కు అన్నారు. గురువారం లింగాపూర్ మండలంలోని లొద్దిగూడ గ్రామంలో కిడ్నీ బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతోనే వ్యాధులు పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యులు వీణబీయి, సర్పంచి కనక సుదర్శన్, నాయకులు గోవిందరావు, ధర్మరావు, సంతోష్ తదితరులు ఉన్నారు.


లొద్దిగూడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

దివ్యాంగుల ఉపాధి రుణాలకు రాయితీ పెంపు

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు మంజూరు చేసే స్వయం ఉపాధి రుణాల రాయితీని ప్రభుత్వం పెంచినట్లు జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి ప్రకటనలో పేర్కొన్నారు. ఇది వరకు స్వయం ఉపాధికి తీసుకునే రుణాల్లో గరిష్ఠంగా రూ.30 వేల వరకే రాయితీ లభించేదన్నారు. దీనిని ప్రభుత్వం మార్చిందన్నారు. ఇకపై తీసుకునే రుణాలలో రాయితీ మూడు విధాల లభిస్తుందన్నారు. రూ.లక్ష రుణం తీసుకుంటే 80 శాతం రాయితీ లభిస్తుందన్నారు. రూ.2 లక్షల వరకు 70 శాతం, రూ.2-10 లక్షల వరకు 60 శాతం, రాయితీ విలువ గరిష్ఠంగా రూ.ఐదు లక్షలకు పరిమితి విధించిందన్నారు. రుణం పొందేందుకు అర్హత వయసు 21 నుంచి 55 సంవత్సరాలకు ప్రకటించిందన్నారు. ఈ నిబంధనలను దివ్యాంగులు గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

రెబ్బెన, న్యూస్‌టుడే: పండ్ల తోటలలో సేంద్రియ ఎరువులను వాడినప్పుడే మేలు రకం పండ్ల దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన, పట్టు పురుగుల అధికారి మెహర్‌బాప అన్నారు. గురువారం మండలంలోని గంగాపూర్, నంబాల, పులికుంట గ్రామాల పరిసరాలోని మామిడి, దానిమ్మ, నారింజా తోటలను పరిశీలించారు. పండ్ల తోటల యాజమానులతో తోటల పెంపకంపై చర్చించిన ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రాయితీపై బిందు సేద్యం పరికరాలు ఇస్తుందన్నారు. ఆయనతో జిల్లా ఉద్యాన అధికారి ఎంఎ నదీం, జైన్ కంపెనీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఉన్నారు.


మామిడి చెట్లను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి మెహర్‌బాప

పరుగెత్తలేకపోతున్నారు..

(మొదటిపేజీ తరువాయి) నెల 3వ తేదీ నుంచి ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలు హకీంపేటలో మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనైనా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆసక్తిని గమనించి మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది.

అస్తవ్యస్తం..

◆ అడవుల జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో క్రీడా పాఠశాలను గతేడాది క్రితం ప్రారంభించారు. ప్రస్తుతం 5, 6 తరగతుల్లో 75 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ నెలలో కొత్తగా 4వ తరగతిలో మరో 40 మంది వరకు ప్రవేశించనున్నారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. కొత్తవారు వచ్చి చేరితే వారి అవసరాలు ఏవిధంగా పరిష్కరిస్తారనేది అంతుచిక్కడంలేదు.



పాఠశాల ఆవరణలోని ఇంకుడు గుంత వద్ద మురికినీరు

◆ ఈ క్రీడా పాఠశాలకు సంబంధించిన వసతి గృహ నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరైనా ఇప్పటికీ నిర్మాణం పూర్తికాలేదు. నిర్మాణాన్ని సత్వరం పూర్తిచేయడానికి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో అసౌకర్యాల మధ్య చదువులు సాగించాల్సిన పరిస్థితి.

◆ విద్యార్థులకు సరిపడ స్నానపు గదులు, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల విద్యార్థులు బహిర్భూమికి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. ◆ పాత భవనాలు కావడం వల్ల వర్షం వస్తే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.



కొనసాగుతూనే ఉన్న నూతన క్రీడా పాఠశాల భవన నిర్మాణం

◆ ఇక్కడ కేవలం నలుగురు ఉపాధ్యాయులతోనే విద్యాబోధన సాగుతుంది. గతేడాదిలో సిలబస్ పూర్తి కాకపోవడం వల్ల నాణ్యమైన విద్యను అందించలేకపోయారు. ఈసారి కొత్తగా ఆరో తరగతి ప్రారంభంకావడంతో వారికి సరైన బోధనకు ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. ఇక్కడ పనిచేయడానికి క్రీడాశిక్షకులు ఆసక్తిచూపడం లేదు.

◆ వాస్తవానికి ఎన్ఐఎస్ రెండేళ్ల కోర్సు పూర్తిచేసిన వాళ్లే క్రీడా శిక్షకులుగా ఉండాలి. కానీ.. కేవలం ఆరు వారాల డిప్లోమా కోర్స్ చేసినవాళ్లతోనే శిక్షణ ఇప్పిస్తున్నారు.

◆ ఏడాది కాలంలోనే అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్ క్రీడాశిక్షకులను పదేపదే మార్చేశారు. దీంతో ప్రారంభంలో నేర్చుకున్న విద్యార్థులు కొత్త క్రీడాశిక్షకులు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో నేర్చుకున్న క్రీడాంశాలను పక్కన బెట్టి మళ్లీ కొత్త వాటికి సాధన చేయాల్సి వస్తోంది.

◆ జూడో క్రీడాశిక్షకుడు ఇటీవల రావడంతో విద్యార్థులు ఏ అంశంలో శిక్షణ తీసుకోవాలో సందిగ్ధంలో ఉన్నారు. జిమ్నాస్టిక్స్, జూడో క్రీడాంశాలకు సంబంధించి క్రీడాసామగ్రితో పాటు ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియం అవసరం ఉంది.

◆ సింథటిక్ టెన్నిస్‌కోర్టు కోచ్ లేక చూపరులకు ఆలంకార ప్రాయంగా దర్శనమిస్తుంది.

◆ ఈ క్రీడామైదానంలో ఈతకొలను, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, ఖోఖో కోర్టులు అందుబాటులో ఉన్నా. . ఈ అంశాల్లో క్రీడాశిక్షకులను నియమిస్తే క్రీడాపాఠశాల విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.



అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి సాక్షిగా నిలిచిన ఆదిలాబాద్ క్రీడాపాఠశాలలో విద్యార్థులు కొవ్వొత్తుల వెలుతురులో కూర్చొని భోజనం చేయాల్సిన పరిస్థితి. విద్యార్థులకు సరిపడా సరైన భోజనశాల లేకపోయింది. ఇందులో ఉన్న ఒకే ఒక ట్యూబ్‌లైట్ కూడా పాడైపోయినా.. కొత్తగా ఏర్పాటు చేయడంలో క్రీడాప్రాధికారిక సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు కొవ్వొత్తులు పెట్టుకుని భోజనం చేస్తున్నారు. వసతి, తరగతి గదుల్లోనూ ఇదే పరిస్థితి. ఫ్యాన్లు తిరగవు.. లైట్లు వెలకగపోవడం వల్ల చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం..

- వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి

విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. వసతి గృహ నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు తప్పడంలేదు. ఈ పనులు కూడా దాదాపు పూర్తికావచ్చాయి. కొత్త భవనంలోకి వెళ్తే అన్ని రకాల సమస్యలు తీరనున్నాయి.

ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

(మొదటిపేజీ తరువాయి) వర్షపాతం తక్కువ నమోదైంది. దీంతో జిల్లాలో వరి పంట తొంభైశాతంకు పైగా నష్టపోయినట్లే. గతేడాది 12 వేల హెక్టార్లలో పంట వేయగా ఈ సారి నీటి వసతి ఉన్న 881 హెక్టార్లలో మాత్రమే వరినాట్లు వేశారు. 95,238 హెక్టార్లలో వేసిన పత్తిపంట మరో వారం పది రోజులు వర్షాలు రాకపోతే పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది. సోయా, మొక్కజొన్న, మక్క, కంది, పెసర తదితర పంటలు కూడా వానల కోసం ఎదురు చూస్తున్నాయి.

న్యూ : ఈ దశలో వర్షాలు కురిసినా వరి పంట వేసుకోవచ్చా?

జి.వ్య.అ : వర్షాలు బాగా కురిసి సాగు నీటి వసతిపై భరోసా ఉంటే వరి పంటను ఇప్పటికీ వేసుకోవచ్చు. అయితే పంట కాలం ఆలస్యం అవుతున్నందున్న అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. వరినారు మొక్కలను ఎక్కువ సంఖ్యలో దగ్గరదగ్గరగా పెట్టాలి. అవసరమైతేనే నేరుగా విత్తనాలు చల్లి వరి వేయవచ్చు. అయితే నాట్లకు మడులను సిద్ధం చేసేటపుడు ఎరువులను రెండింతలు వేసుకోవడం మంచిది.

న్యూ : ప్రస్తుతం ఉన్న పంటలను వర్షాభావ పరిస్థితుల నుంచి ఎలా దక్కించుకోవచ్చు..

జి.వ్య.అ : రెండు రోజుల క్రితం తేలికపాటి వర్షం పడినందున పంటలకు కొంత ఊరటే. అయితే ఈ వర్షం సరిపోదు. ఈ పరిస్థితిలో రైతులు పంటలకు యూరియా, డీఏపీ లాంటి ఎరువులను మొక్క వేర్లకు నేరుగా వేయొద్దు. అలా చేస్తే ఉన్న కాస్త తేమను ఎరువులు పీల్చుకొని మొక్కకు తేమ అందకుండా పోతుంది. ఇందు కోసం లీటరు నీటిలో 20 మి.గ్రా. ఎరువును కలిపి మొక్కకు పిచికారీ చేస్తే మేలు కలుగుతుంది. వర్షాలు కురిసిన తరవాతే పూర్తిస్థాయిలో ఎరువులు వేయాలి. కాల్వల ద్వారా వెళుతున్న కుమురం భీం, వట్టివాగు జలాశయాల నీటిని ఆయకట్టుదారులు మోటార్ల ద్వారా ఇతరత్రా పంటలకు మళ్లించుకొనే ప్రయత్నం చేయాలి.

న్యూ: వర్షాభావ పరిస్థితుల్లో ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలను రైతులకు సూచిస్తారు?

జి.వ్య.అ. : వరి పంట వేయలేని వారు, ఇతర పంటలు పోయి పొలాలు బీళ్లుగా మారుతాయనుకున్న వారు తప్పకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. వరి పంటకు బదులుగా ఆ భూములో జొన్న, కంది, పొద్దుతిరుగుడు, పెసర, మినుపు, శనగ పంటలు వేసుకోవచ్చు. ఈ మేరకు ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాం. రైతులు ఆందోళనలో సంయమనం కోల్పోకుండా వ్యవసాధికారులు సూచనల పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలు వేసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

న్యూ : వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన వారికి ప్రభుత్వం పరంగా ఎలాంటి సహాయం అందుతుంది?

జి.వ్య.అ: ఇప్పుడే పంటకాలం గడిచిపోలేదు. గతానుభవాలను దృష్టిలో ఉంచుకుంటే ఆగస్టు మాసంలో వర్షాలు కురుస్తాయి. ఇప్పటికే వరి పంటకు నష్టం కలిగినట్లు అంచనా వేస్తున్నాం. ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచిస్తున్నాం. రైతులకు పంట నష్టం కలిగితే ప్రభుత్వం రైతు సహాయ చర్యలు తీసుకుంటుంది. ప్రత్యామ్నాయ పంటలు వేసుకొనే వారికి కంది, జొన్న విత్తనాలు 50 శాతం రాయితీపై ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం.

అనారోగ్యం 'కొని'తెచ్చుకున్నట్లే..!

(మొదటిపేజీ తరువాయి) కారం తెల్లగా ఉంటుంది. దానికి ఎర్రని రంగు(రసాయనాలు) కలపడంతో పాటు ఇటుక పొడి కలిపి కారంగా తయారు చేస్తారు. ఇలా చేసిన కల్తీ కారంను వ్యాపారులు వెంటనే గాలి సోకకుండా ప్యాకింగ్ చేస్తారు. గాలి సోకకుండా చేయడం వల్ల కొంత కాలం నిల్వ ఉండి కొద్ది రోజుల తరువాత ఈ కల్తీ కారం చేదుగా మారుతాయి. వారసంతలో కొన్ని రోజుల తరబడి తింటే అనారోగ్యం బారిన పడక తప్పదు. పైగా కల్తీకారంలో క్యాన్సర్ కారకమైన రంగులు కలిపినట్లు ఇటీవల పరీక్షల్లో తేలింది. ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశముంది. కల్తీకారంలో కలిపే రసాయనాలు ఒకే సారి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపకుండా నెమ్మదిగా చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఆర్థికంగా కాకుండా ఆరోగ్యపరంగా కూడా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ఈ చిత్రంలో కన్పిస్తున్న రవ్వ పొట్లం జైనూరు మండల కేంద్రంలోని ఓ కిరాణ దుకాణంలో వినియోగదారుడు కొనుగోలు చేసినది. బాలాజీనగర్‌కు చెందిన ఒక నిరక్షరాస్యుడు ఓ దుకాణంలో ఉప్మా రవ్వ పొట్లం కొనుగోలు చేశాడు. బ్యాచ్ నెంబరు, బ్రాండు రకం, తదితర వివరాలు గమనించే పరిస్థితి లేకపోవడంతో కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లాడు. ఇంట్లో రవ్వ ప్యాకెట్‌ను గమనించగా లోపల పురుగులు కనిపించడంతో కంగుతిన్నాడు. కాలం చెల్లిన రవ్వ పొట్లం అంటగట్టారని తిరిగి సదరు దుకాణం నిర్వాహకుడుని నిలదీయగా గమనించకుండా ఇచామన్నాడు. ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తానని ప్రాధేయపడి విషయం బయటకి పొక్కకుండా జాగ్రత్తపడ్డాడు. ఇదొక ఉదాహరణ మాత్రమే. జిల్లాలో ఇలాంటి కల్తీ, కాలం చెల్లిన దందా గుట్టు చప్పుడుగా కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేసిన పాపాన పోలేదు.

ప్రమాణాలు గాలికొదిలేశారు..

జిల్లాలో అత్యధిక శాతం నివసించే గిరిజనుల అమాయకత్వం.. ప్రశ్నించేతత్వం లేకపోవడాన్ని ఆసరా చేసుకుంటున్న అక్రమార్కులు కల్తీ దందాకు ఉసిగోలుపుతుండటం కలచివేస్తోంది. ఇదంతా కళ్ల ముందే జరుగుతున్న సంబంధిత శాఖల అధికారుల పట్టింపు లేనితనం ప్రజల ఆరోగ్యానికి హానికారకంగా నిలుస్తోంది. పైగా చిన్నారులు, యువత, మధ్య వయసు వారు, ఆఖరుకు వృద్ధులు కూడా ఫాస్ట్‌ఫుడ్ కోరల్లో చిక్కుకుంటున్నారు. పానీపూరి వంటి వాటిపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పుడు పట్టణాలే కాదు.. పల్లెల కూడళ్లలోనూ జంక్‌ఫుడ్ సంస్కృతి పేరుకుపోవడంతో జంక్‌ఫుడ్‌కు అలవాటు పడిన వారు రహదారి పక్కనే ఇవి కన్పిస్తే అటుగా పరుగులు తీస్తున్నారు. పైగా విచ్చలవిడిగా హానికరం, నాణ్యత ప్రమాణాలు లేని, ఇతర ఉత్పత్తుల పేర్లను వాడటం, కాలం చెల్లిన సరకులు, కల్తీ నూనెలు, తినుబండారాలు, పండ్లు, పప్పు, ఇతరత్రా సరకులు ప్రముఖ దుకాణాల్లో వర్తకులు దర్జాగా విక్రయిస్తుండటంతో ప్రజలు అనారోగ్యాన్ని కొన్ని తెచ్చుకుంటున్నారు. మరో వైపు వారసంతల్లో నాణ్యతలేని సరకులు, రోడ్డుపైనే తినుబండారాల క్రయవిక్రయాలు చేస్తుండటంతో ప్రజల పాలిట శాపంగా పరిణమిస్తోంది. ఈ తతంగమంతా జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ముఖ్య పట్టణాలతో పాటు జైనూరు, కెరమెరి, వాంకిడి, రెబ్బెన, సిర్పూర్(టి) అంతటా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.

నిబంధనలకు నీళ్లు..

ఆహార పదార్థాల్లో ఏదైనా తేడా ఉంటే వెంటనే వాటిని పరీక్షలకు పంపాల్సిన ఆహార భద్రత అధికారులు కనీసం ఇటు వైపు చూడటం లేదు. నూనెలు, పప్పు దినుసులు, పండ్లు, చిరుతిళ్లు, తదితర పదార్థాలతో పాటు హోటళ్లలో అందించే భోజనం నాణ్యత ప్రమాణాలను పరీక్షించడం.. మానవ ఆహారానికి సంబంధించి నాణ్యమైన ఉత్పత్తులు క్రయవిక్రయాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉంది. ప్రతి నెల తప్పని సరిగా నిర్దేశిత లక్ష్యం మేరకు నమూనాలు తీసి (శాంపిళ్లు) పరీక్షలకు పంపించడం ఫలితాలు వచ్చాక సంబంధిత వ్యక్తులపై జరిమానా విధించడం.. కేసులు నమోదు చేయించడం జరగాల్సిన ప్రక్రియ. అయితే వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప నమూనాలు తీసిన దాఖలాలు కానరావడం లేదు.

నిల్వలపై పడకేసిన పర్యవేక్షణ..

వ్యాపారం నిర్వహించే వ్యాపారుల దుకాణాల్లో తనిఖీ చేసే అధికారం రెవెన్యూ అధికార యంత్రాంగంపై ఉంది. ఆయా దుకాణాల్లో నిల్వలు ఎన్ని ఉన్నాయి. ఏఏ వస్తువులు ఉన్నాయి. అనుమతి ఉన్న ప్రాంతంలోనే నిల్వ చేశారా. మరెక్కడైనా అక్రమ నిల్వలు ఉన్నాయా అనే కోణంలో తనిఖీలు చేపట్టాల్సిన అధికారులు ఆ దిశలో పర్యవేక్షణ చేయకపోవడంతో అక్రమ దందాకు ఊతమిస్తోంది. సదరు శాఖ అధికారులు నిల్వలపై స్పష్టమైన విధానంతో ముందుకు సాగితే కల్తీతో పాటు ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న వర్తకుల బాగోతం కూడా వెలుగులోకి వస్తుంది. కానీ అధికారుల పర్యవేక్షణ పడకేయడంతో వర్తకులు ఆడిందే ఆటగా జోరుగా కల్తీ దందా కొనసాగుతోంది.

ఆరోగ్య సమస్యలు అధికం

- శ్రీనివాస్, వైద్యాధికారి, జైనూరు

కల్తీ తినుబండారాలు, జంక్‌ఫుడ్ వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. కలుషిత వాతావరణంలో తయారైన తినుబండారాలు, జంక్‌ఫుడ్ వల్ల డయేరియా, మధుమేహం, టైఫాయిడ్ తదితర రుగ్మతలు సోకడంతో పాటు పిల్లలు కడుపు నొప్పి బారిన పడతారు. పెద్దలకు ఇదే పరిస్థితి. కడుపులో మంట, గ్యాస్ సమస్యలు తలెత్తుతాయి. క్రమేణా రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అన్నింటికి మించి ఊబకాయం పెరిగిపోతుంది. ఈ పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తోంది.

ఎస్సీ వర్గీకరణ చేయాలి

పాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు మంచిర్యాల జిల్లా పాలనాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బండవల్లి రాజన్న, మంత్రి మల్లేష్, గొడిసెల దశరథం మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా బిల్లు పెట్టలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష కమిటీ నాయకులను దిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకపోవడంతోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడంలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారి కార్యాలయం ఏఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఒరగంటి సత్యం, ఆనంద్, చంద్రశేఖర్, రాజన్న, సాంబయ్య, జీవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపిక

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బజార్‌ఏరియా పాఠశాలలో ఈ నెల 6న నిర్వహించిన జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో 40 కేజీల విభాగంలో జె.రవితేజ, కె.ప్రశాంత్, బి.అజయ్, 42 కిలోల విభాగంలో జి.సాయియశ్వంత్, 25 కిలోల విభాగంలో ఎండీ.సాధిక్‌పాషాలు సత్తా చాటారు. వీరంతా ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ఎం.భారతి, వ్యాయా ఉపాధ్యాయుడు రాజ్‌మహమ్మద్, కిక్‌బాక్సింగ్ అసోసియేష్ ఉపాధ్యక్షుడు వి.సతీష్‌లు అభినందించారు.


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


ఎంపీ కవితతో మంత్రి పోచారం


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు






పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతీ


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు


ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప


ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు



డీవైజీఎం(పీ)గా చిత్తరంజన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాకు డీవైజీఎం(పీ)గా బదిలీపై వచ్చిన చిత్తరంజన్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 1990లో సింగరేణిలో సంక్షేమాధికారిగా



ఉద్యోగంలో చేరిన చిత్తరంజన్‌కుమార్ తన అనుభవంతో డీవైజీఎం(పీ) స్థాయికి ఎదిగారు. ఇదివరకు బెల్లంపల్లి ఏరియాలో పనిచేసిన ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో సంస్థకు, కార్మికులకు అన్ని విధాలుగా తనవంతు సహాయం చేస్తానన్నారు. కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు మెరుపర్చుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొత్తగా విధుల్లో చేరిన తనకు ఏరియాలోని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

డిప్లొమో అభ్యర్థులకు పదోన్నతులు కల్పించాలి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో అసిస్టెంట్ ఫోర్‌మెన్ ఎలక్ట్రికల్, మెకానికల్ ట్రైనీలుగా ఉద్యోగంలో చేరిన 64 మంది డిప్లొమో అభ్యర్థులకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా పేర్కొన్నారు. గురువారం ఆయనిక్కడ మాట్లాడుతూ అసిస్టెంట్ ఫోర్‌మెన్‌గా సంవత్సరం కాలం శిక్షణ పూర్తిచేసుకొని ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 64 మంది అభ్యర్థులు గత నాలుగు నెలలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. యాజమాన్యం పదోన్నతులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం వల్ల వీరందరూ అలవెన్సులు, ప్లేడేలు కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కౌన్సెలింగ్ నిర్వహించి కోరుకున్న ప్రాంతంలో వారికి పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండు చేశారు, ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎం.ప్రసాద్‌రెడ్డి, ఇ.సత్తయ్య, మురళీచౌదరి, చిట్యాల పోషం, నాగభూషణం, డి.విజయ్‌కుమార్, కె.శంకరయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత ఉత్పత్తికి కార్మికులు తోడ్పడాలి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో పనిచేస్తున్న ప్రతిఒక్క కార్మికుడు రక్షణ సూత్రాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదరహిత బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ సుభాని పేర్కొన్నారు. గురవారం ఏరియాలోని ఆర్కే-7 గని వద్ద నిర్వహించిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉత్తమ కార్మికులకు ఆయన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్కే-7 గని కార్మికులు నిర్దేశిత లక్ష్యాల్ని చేరుకోవడంలో ఎప్పుడూ ముందంజలో ఉంటున్నారన్నారు. గత మూడేళ్లుగా ఎస్డీఎల్ యంత్రాల ద్వారా అత్యధిక ఉత్పత్తిని సాధిస్తూ రోలింగ్ షీల్డును సాధిస్తున్నారని, ఇకపై వారు అదే విధానాన్ని కొనసాగించి మరిన్ని పతకాలు తీసుకురావాలన్నారు. ఉద్యోగులు



కార్మికులకు బహుమతి అందజేస్తున్న జీఎం సుభాని

విధులు నిర్వహించేటప్పుడు రక్షణ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యం చూపొద్దన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అది తమ ప్రాణాల మీదకే తెస్తుందని ఆయన పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో కంపెనీ అభివృద్ధి సాధించాలంటే కార్మికులు నాణ్యమైన బొగ్గును వెలికి తీసేందుకు కృషి చేయాలన్నారు. సింగరేణి సంస్థకు ఎలాంటి ఆస్తులు లేవని, సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కృషినే సంస్థను ముందుకు నడిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జీఎం గనిలో పని చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-7 గని మేనేజర్ ఎండీ జాఫర్, ఏజెంట్ జాన్‌ఆనంద్, ఏజీఎం ఫణి, ఎస్‌ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి, ఆర్కే-7 గని అధికారులు పి.లింగమూర్తి, సంపత్, వెంకటేష్, రవీంద్ర, రామకృష్ణ, జగదీశ్వర్‌రావు, రాజేశ్వరరావు, కె.శివకుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన విగ్రహ ప్రతిష్ఠాపన

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో కొత్తగా నిర్మించిన గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన రెండో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం నుంచి పూజ కార్యక్రమాలను ప్రారంభమయ్యాయి. నిత్యపూజ, హవనములు, జపాదులు, ధాన్యాధి వాసం, పుష్టాధివానం, హారతి, మంత్రపుష్పం తదితర పూజలు చేశారు. రెండో రోజు పూజల్లో మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎం.రాఘవులు, కె.కె-ఓసీపీ పీవో వి.రాంమూర్తి పాల్గొనగా ఏరియా జీఎంను ఆసుపత్రి



జీఎం రాఘవులను సన్మానిస్తున్న ఆసుపత్రి డివైసీఎంవో కిషన్‌రావు, వైద్యులు, సిబ్బంది

బాధ్యులు, డివైసీఎంవో జె.కిషన్‌రావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా హెల్త్ అధికారి లోక్‌నాథ్‌రెడ్డి, సంక్షేమాధికారి శ్రావన్‌కుమార్, తెబొగకాసం పిట్ కార్యదర్శి ముద్దసాని కృష్ణా, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మహాగణపతి, ఆంజనేయస్వామి విగ్రహాలు...

సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో శుక్రవారం ఉదయం గణపతి, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు సింగరేణి డివైసీఎంవో కిషన్‌రావు తెలిపారు.

మొక్కలను సంరక్షించాలి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: 'తెలంగాణకు హరితహారం'లో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఉపరితల గని వద్ద నాటిన మొక్కలను ఏరియాలోని వివిధ గనుల సంక్షేమాధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాటిన మొక్కల చట్టు నీళ్లు నిలిచేలా చిన్న గుంతలు తవ్వారు. మొక్కల చుట్టు పెరిగిన గడ్డి మొక్కలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తమ సేవలు ఇలాగే కొనసాగిస్తూ నాటిన మొక్కలన్నీ పెరిగేలా జాగ్రత్తగా కాపాడుతామని పేర్కొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందాలకు కృషి

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరుగుతున్న 10వ వేతనసంఘం చర్చల్లో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు జరిగేలా తమవంతు కృషి చేస్తామని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గని వద్ద ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో పాల్గొన్న ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నెల 17, 18 తేదీల్లో రాంచిలో వేతన సంఘం చర్చలు జరుగనున్నాయని, ఈ చర్చల్లో కార్మికులకు ఫిట్‌మెంట్ బెనిఫిట్‌పై ఒప్పందం జరిగే అవకాశముందన్నారు. ఇప్పటి వరకు పింఛన్ ట్రస్టులో ఉన్న రూ.46 వేల కోట్ల లోటును పూడ్చడానికి 7 శాతం వాటాను చెల్లించేందుకు బొగ్గు సంస్థల యాజమాన్యాలను ఒప్పించామని, దీనివల్ల పింఛన్ పథకాన్ని కాపాడుకున్నామన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత విశ్రాంత కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు పోస్టు మెడికేర్ స్కీం ద్వారా రూ.18 వేల మొత్తాన్ని యాజమాన్యం వాటాగా బొగ్గు సంస్థలు చెల్లిస్తాయ



సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

న్నారు. ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎస్.భీమరాజు అధ్యక్షతనలో జరిగిన ఈ సమావేశంలో సంఘం ఏరియా కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, నాయకులు కృష్ణమూర్తి, కలవేన శ్యాం, ఆంజనేయులు, రాజయ్య, సంపత్, దేవానంద్, మల్లేష్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశాలను రద్దు కుట్రపూరితం

రామకృష్ణాపూర్: సింగరేణి బొగ్గుగనులు, విభాగాలపై జాతీయ కార్మిక సంఘాల ద్వారా సమావేశాలకు కార్మికుల నుంచి వస్తున్న ఆదరణకు ఓర్వలేక తెబొగకాసంకు అనుకూలంగా సింగరేణి యాజమాన్యం సమావేశాలపై నిషేధాన్ని విధించే ఉత్తర్వులు జారీ చేసిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. గురువారం మందమర్రి ఏరియాలోని ఆర్కే-1ఏ గనిపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తప్పుడు వాగ్దానాలతో తెబొగకాసం కార్మికులకు మభ్యపెట్టి గుర్తింపు సంఘంగా గెలిచిందన్నారు. సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో 30శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని, వారసత్వ ఉద్యోగాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం బ్రాంచి కార్యదర్శి ఎండీ.అక్బర్‌అలీ, ఉపాధ్యాక్షుడు ఇప్పకాయల లింగయ్య, సహకార్యదర్శి కాదండి సాంబయ్య, పిట్ కార్యదర్శులు గాజుల రాయమల్లు, తాళ్లపెల్లి మల్లయ్య, సీపీఐ మండల కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, గంగారెడ్డి, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గం కొత్త నాయకత్వం కోసం ఎదురుచూస్తోంది

హెచ్చెమ్మెస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలోని కార్మికవర్గమంతా కొత్త నాయకత్వం కోసం ఎదురుచూస్తోందని హెచ్చెమ్మెస్ సింగరేణి విభాగం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. గురువారం సీసీసీ నస్పూర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు.



మాట్లాడుతున్న హెచ్చెమ్మెస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

సింగరేణిలో ఇదివరకు గుర్తింపు సంఘాలుగా పనిచేసిన తెబొగకాసం, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకోలేక పోయాయన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన గుర్తింపు సంఘాలన్నీ వాటిని పరిష్కరించకుండా ఉన్న హక్కులను యాజమాన్యానికి తాకట్టుపెట్టాయని ఆయన ఆరోపించారు. సంస్థలో ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న కార్మికవర్గం ఇప్పుడు కొత్త నాయకత్వం కోసం ఎదురుచూస్తోందన్నారు. ఇదివరకు పనిచేసిన గుర్తింపు సంఘాలను కాదని హెచ్చెమ్మెస్ వైపు కార్మికులు మొగ్గ చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. నస్పూర్ కాలనీలో ఇటీవల నిర్వహించిన హెచ్చెమ్మెస్ బెల్లంపల్లి ప్రాంతీయ ప్రథమ మహాసభకు కార్మికులు ఎక్కువ హాజరుకావడం ఇందుకు నిదర్శనమన్నారు. గత ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నెలబెట్టుకోలేని తెబొగకాసం కార్మిక సంఘంగా పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం ఏరియాలోని పలువురు కార్మికులు రియాజ్ అహ్మద్ సమక్షంలో హెచ్చెమ్మెస్‌లో చేరారు. ఈ సమావేశంలో హెచ్చెమ్మెస్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కార్యదర్శి తిరుపతిగౌడ్, నాయకులు కొమ్ము వెంకన్న, జీవన్ జోయల్, ఎం.రాజేంద్రప్రసాద్, ముస్కె మల్లేష్, కరీముల్లా, నర్సింగ రావు, అశోక్, బాపురావు, ఇ.తిరుపతి, తిప్పారపు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్చెమ్మెస్ శ్రీరాంపూర్ ఏరియా కార్యవర్గం ఎన్నిక

శ్రీరాంపూర్ గ్రామీణం: హెచ్చెమ్మెస్ శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీని గురువారం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ప్రకటించారు. ఏరియా హెచ్చెమ్మెస్ ఉపాధ్యక్షుడిగా పేరం రమేష్ రెండోసారి ఎన్నికయ్యారు. ఏరియా నూతన కార్యదర్శిగా తిరుపతిగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా ఊట్ల సత్యనారాయణ, వినయ్‌కుమార్, కరీముల్లా, రాజమణి, కోశాధికారిగా కొమ్ము వేంకటేశ్వర్లు, గ్రూపుల కార్యదర్శులుగా ముప్పారపు రాజేంద్రప్రసాద్, పొగాకు రమేష్, మేకల స్వామి, తిప్పారపు సారయ్య, ముఖ్య సలహాదారుగా ముస్కె మల్లేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యనిర్వాహక కార్యదర్శులు, ప్రత్యేక ఆహ్వానితులు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు రియాజ్ అహ్మద్ తెలిపారు.

జీఎస్‌టీపై సింగరేణి అధికారులకు అవగాహన

మందమర్రి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్‌టీ పన్ను విధానం అమలుపరచడంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి యాజమాన్యం సింగరేణిలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. గురువారం గోదావరిఖనిలోని జీఎం కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని ఫైనాన్స్, పర్చేజ్, స్టోర్స్, సివిల్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి సంస్థ సంచాలకులు(ఫైనాన్స్, పా) జె.పవిత్రన్‌కుమార్ సదస్సునుద్దేశించి మాట్లాడారు. జీఎస్‌టీ అమలులో సింగరేణి సంస్థ అన్ని సంస్థల కంటే ముందుందన్నారు. రామగుండం-1 ఏరియా జీఎం వి.విజయపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సదస్సు, శిక్షణలో ప్రైస్ వాటర్ కూపర్‌కు సంబంధించిన ప్రతినిధులు, సింగరేణి కార్పొరేట్ ట్యాక్సేషన్ అధికారులు శిక్షణ ఇచ్చారు. బెల్లంపల్లి రీజియన్‌లోని మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియా వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు మురళీకృష్ణా, నర్సింహామూర్తి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగరేణి సంచాలకులు(ఫైనాన్స్, పా) జె.పవిత్రన్‌కుమార్

'స్వచ్ఛ్ పఖ్‌వాడా'కు సింగరేణి సుముఖత

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎండీ వెల్లడి

మందమర్రి, న్యూస్‌టుడే: దేశవ్యాప్త బొగ్గు కంపెనీల్లో చేపట్టనున్న 'స్వచ్ఛ్ పఖ్‌వాడా'(పరిశుభ్రత-పారిశుద్ధ్యంపై పక్షం రోజులు) కార్యక్రమాన్ని సింగరేణిలో కూడా నిర్వహిస్తామని సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ వెల్లడించారు. గురువారం దిల్లీ నుంచి కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ దేశవ్యాప్తంగా ఉన్న పది ప్రభుత్వరంగ బొగ్గు పరిశ్రమల ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తరఫున సీఎండీ శ్రీధర్ పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ్ పఖ్‌వాడా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 16వ తేదీ నుంచి బొగ్గు పరిశ్రమల్లో విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి పరిశ్రమ తన పరిధిలో గల ఏరియాల్లో దీనికి సంబంధించిన కార్యక్రమాలపై పోటీలు నిర్వహించి, ఫలితాలు, నివేదికలను తమకు పంపాలని, అత్యుత్తమ కార్యక్రమ నిర్వాహకులకు బహుమతుల అందజేస్తామని కేంద్ర కార్యదర్శి సుశీల్‌కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మొక్కలు నాటడం వంటి పలు అంశాలపై పోటీలు నిర్వహించనున్నారు. సింగరేణి ఇప్పటికే కోటి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తుందని స్వచ్ఛ్ పఖ్‌వాడాలో ఇతర అంశాలపై పోటీలు నిర్వహిస్తామని సీఎండీ వివరించారు. ఆయనతో పాటు జీఎం సీడీఎన్ బి.కిషన్‌రావు పాల్గొన్నారు.


కుంటాల నుంచి బయలుదేరుతున్న ఆయా మండలాల నాయకులు


కల్లూర్ నుంచి బయలుదేరుతున్న ఆయా గ్రామాల మహిళలు

కదిలింది గులాబీ దండు


నిర్మల్ జిల్లా కేంద్రంలో ద్విచక్రవాహన భారీ ప్రదర్శన

- పునరుజ్జీవన సభకు వేల సంఖ్యలో ద్విచక్రవాహనాల ప్రదర్శన
- జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు
- నిర్మల్ జిల్లా కేంద్రం గులాబీమయం

నిర్మల్, న్యూస్‌టుడే: ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా పిలుచుకునే ఎస్సారెస్పీ పునరుజ్జీవన సభకు గురువారం నిర్మల్ నుంచి గులాబీ దండు కదిలింది. జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉండటంతో వేలాది సంఖ్యలో దిచక్రవాహనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం మైదానం నుంచి ఈ దిచక్రవాహన ప్రదర్శన ప్రారంభమైంది. పార్టీ జెండాలతో పట్టణమంతా గులాబీమయంగా మారింది. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తనయుడు గౌతంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, తెరాస యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మారుగొండ రాము, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా పట్టణ సీఐ జాన్‌దివాకర్ చర్యలు చేపట్టారు. నిర్మల్ నుంచి పునరుజ్జీవన సభ 15 కిలోమీటర్ల దూరంలోనే ఉండటంతో సోన్ పరిసర ప్రాంతాల్లోని జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఆదిలాబాద్, ఉట్నూరు, భైంసా, ఖానాపూర్ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది వాహనాలు ఇదే రహదారిపై వెళ్లాల్సి రావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆర్మూర్, నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ప్రయాణికులు కూడా ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో అవస్థలు ఎదుర్కొన్నారు.


పునరుజ్జీవన సభకు ప్రదర్శనగా వెళ్తున్న నిర్మల్ గంగపుత్ర సంఘ సభ్యులు


వృద్ధురాలిని రహదారి దాటిస్తున్న పోలీసు సిబ్బంది


శ్రీరామసాగర్ ప్రాజెక్టులో నీటిని చూస్తున్న నిర్మల్ జిల్లా ప్రజలు


ర్యాలీలో యువకుల నృత్యాలు



ర్యాలీలో నృత్యం చేస్తున్న కౌన్సిలర్ భూపతిరెడ్డి


సోన్ నుంచి పాదయాత్రగా కార్యకర్తలు


ప్రాజెక్టుపై సెల్ఫీ తీసుకుంటున్న నిర్మల్ జిల్లా యువకులు


ర్యాలీలో నృత్యం చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేశ్‌చక్రవర్తి


నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ మైదానంలో ద్విచక్రవాహనాలతో నాయకులు, కార్యకర్తలు


నిర్మల్‌లోని కురన్నపేట్‌లో ద్విచక్రవాహన ర్యాలీ


కేసీఆర్ సభ్యకు కాల్వ నుంచి ట్రాక్టర్లలో తరలివెళ్తున్న ప్రజలు


సోన్ వైపు నుంచి పోచంపాడ్ వెళ్తున్న ఆటోలు


నిర్మల్‌లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్న పట్టణ సీఐ జాన్ దివాకర్

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో భిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపించి, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీక్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్‌ని' అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
   a) Maharashtra b) Gujarat
   c) Rajasthan d) Karnataka
2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
   a) Gujarat b) Haryana
   c) Madhya Pradesh d) Punjab
3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
   a) Union Bank of India
   b) Central Bank of India
   c) United Bank of India d) IDBI Bank
4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
   a) Canada b) USA
   c) Australia d) Russia
5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
   a) Mumbai b) Allahabad
   c) New Delhi d) Kolkata
6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
   a) Silk Lyptonn b) Silk Fibroin
   c) Silk Ranyon d) Silk Tinyton
7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
   a) Diphtheria b) Tuberculosis
   c) Diarrhoea d) Tetanus
8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



   a) Gaitri Issar Kumar
   b) Ajit Vinayak Gupte
   c) Reenat Sandhu
   d) Ranjan Deepak
9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
   a) 56 b) 78 c) 104 d) 146
10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
    a) Sumedha Puri b) Anandita Razdan
    c) Koel Agrahari d) Neeru Chadha
11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
    a) South Africa b) Chile
    c) Namibia d) Egypt
12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
    a) $ 70 million b) $110 million
    c) $150 million d) $230 million
13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



    a) Radha Menon b) Aprajita Sehgal
    c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
    a) 34th b) 46th c) 57th d) 75th
15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
    a) Japan b) USA
    c) Indonesia d) India
16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



    a) Uganda
    b) Canada
    c) Australia d) Israel
17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
    a) Rs.20,000 b) Rs.50,000
    c) Rs.1,00,000 d) Rs.2,50,000
18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
    a) 2020 b) 2025 c) 2030 d) 2050
19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
    a) Belarus b) Switzerland
    c) Russia d) USA
20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
    a) Kochi b) Palakkad
    c) Udupi d) Mangalore
21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
    a) GAGAN b) NavIC
    c) Galileo d) None of the above
22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
    a) Japan b) Germany
    c) USA d) China
23. Recently P.N.Bhagwati passed away. He was the:
    a) Former Chief Election Commissioner of India
    b) Former Chief Justice of India
    c) Former Indian cricket test team captain
    d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
    a) Tamil Nadu b) West Bengal
    c) Uttar Pradesh d) Madhya Pradesh
25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
    a) Mathura, Uttar Pradesh
    b) Chitradurga, Karnataka
    c) Tiruchirapalli, Tamil Nadu
    d) Kurnool, Andhra Pradesh
26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
    a) 50 b) 149 c) 100 d) 500
27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
    a) Kolkata Metro b) Hyderabad Metro
    c) Kochi Metro d) Delhi Metro
28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
    a) Tapi b) Krishna
    c) Narmada d) Godavari
29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
    a) Karnataka b) Assam
    c) Gujarat d) Rajasthan
30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
    a) Liquid oxygen (LOX)
    b) Refined kerosene (Isrosene)
    c) Solid lithium (SLM)
    d) Both (a) and (b)
31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
    a) Prarthana Thombare and Kotomi Takahata
    b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
    c) Prarthana Thombare and Yu-Yun Li
    d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
    a) Tamil Nadu b) West Bengal
    c) Goa d) Karnataka
33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
    a) Israel and Egypt b) Israel and Syria
    c) Israel and Libya d) Israel and Jordon
34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
    a) Mysore Palace b) Taj Mahal Palace
    c) Nizam Palace
    d) Raja Maharanjith Singh Palace
35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
    a) USA b) South Africa
    c) Switzerland d) Norway
36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
    a) 80 b) 10 c) 50 d) 40
37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
    a) 30 b) 25 c) 20 d) 15
38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
    a) FDI reforms
    b) Ease of doing business
    c) Scaling up physical infrastructure and competitive federalism
    d) All of the above
39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
    a) India b) England
    c) Pakistan d) South Africa
40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
    a) Sai Praneeth b) Son Wan Ho
    c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

● రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.

● ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.

● అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

● పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.

● 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

> నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
>
> - అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Puff = ఊదుట, ఉబ్బు
● కలహం = పోట్లాట

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపల్లి కొమురయ్య, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐ లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, పాన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: చిలిపిప్రశ్న: నేలపైన! సరదా వాక్యాలు: 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు ఒక్కటి చాలు: 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత ఐదు తేడాలు కనుక్కోండి: ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

మహిళ ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు, జరిమానా

మంచిర్యాల న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో కొంగ్ర శ్రీధర్ అనే వ్యక్తికి నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ మంచిర్యాల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మహ్మద్ నిజాముద్దీన్ గురువారం తీర్పునిచ్చారు. 2010 జూన్ 11న మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో కొంగ్ర శ్రీధర్ అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో ఉన్న కావేటి పద్మ అనే మహిళను వేధించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు. దీంతో బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదుచేసి శ్రీధర్‌ను కోర్టుకు పంపారు. కోర్టులో అదనపు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ నోముల రాజ్‌కుమార్ 16 మంది సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువైంది. దీంతో న్యాయమూర్తి ఎం.డి.నిజాముద్దీన్ ఈమేరకు తీర్పునిచ్చారు.

రహదారి ప్రమాదంలో ఒకరి మృతి

జైపూర్, న్యూస్‌టుడే: జైపూర్ మండల పరిధిలోని భారత్ పెట్రోల్ పంపు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రామారావుపేటకు చెందిన గోడిసెల మధుకర్(27) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల నుంచి భీమారంనకు ద్విచక్రవాహనంపై వస్తుండగా జైపూర్ సమీపంలో భారత్ పెట్రోల్ పంపు వద్ద ఆగి ఉన్న లారీని గమనించకుండా వేగంగా వచ్చి వెనుక భాగంలో ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైంది. ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మాధ్యలో చనిపోయాడు. మధుకర్ స్వగ్రామం రామారావుపేట కాక భీమారంలో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య, కుమారుడు ఉన్నాడు. పెగడపల్లి విద్యుత్తు కేంద్రంలోని అతిథి గృహంలో ఒప్పంద కార్మికునిగా పనిచేస్తున్నాడు. మృత దేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎఎస్ఐ నజీర్ తెలిపారు.

పాత పింఛను విధానం వర్తింప చేయాలి

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పింఛను పథకం రద్దుచేసి, పాత పింఛను విధానం వర్తింపచేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గురువారం మండల తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, డీటీఎఫ్, టీఎస్జీవోస్, సీపీఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు గోల్ల రామన్న, కె. శ్రీనివాస్, మాధవ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, బాపు, తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ క్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — **ఉదయం:** 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.



పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.

నివారణ చర్యలు

- ★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.
- ★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు
- ★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

- ★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.
- ★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.
- ★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.
- ★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.
- ★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.
- ★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల అడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

రెండు పడక గదుల నిర్మాణంతో ఇబ్బందులు దూరం

★ గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ భూంరెడ్డి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండు పడక గదుల నిర్మాణాలతో పేద ప్రజల ఇబ్బందులు దూరం కానున్నాయని గృహ నిర్మాణ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ భూంరెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ మండలం ఎల్లపెల్లి గ్రామంలో నిర్మిస్తున్న రెండు పడకగదుల నిర్మాణాలను గురువారం ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను దగ్గరుండి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లపెల్లిలో చేపడుతున్న నిర్మాణాలు ఎంతో బాగున్నాయని అక్కడ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌ను అభినందించారు. పేదలు సరైన ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని చూసిన సీఎం కేసీఆర్ రెండు పడక గదుల నిర్మాణాలకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిర్మాణాలు ఎంతో బాగున్నాయన్నారు. సొంతంగా కట్టుకున్నా ఇంత బాగా నిర్మించుకోని విధంగా పనులు జరుగుతున్నాయని, లబ్ధిదారులు ఎంతో సంతోషిస్తారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, ఇలా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునర్వైభవం తీసుకొచ్చేందు కోసం నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడంతో ఈ జలాశయం కింద ఉన్న భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయన్నారు. చివరి ఆయకట్టుకు నీరంది రైతు సంతోషపడేలా ప్రణాళికలను రూపొందించారన్నారు. మిషన్ కాకతీయ, భగీరథతతో సాగు, తాగు నీరందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈయన వెంట ఆగ్రో ఛైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు, గృహ నిర్మాణ శాఖ నిజామాబాద్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఈ చైతన్యకుమార్, నోడల్ అధికారి సూర్యచంద్రరావు, పంచాయతీరాజ్ డీఈఈ తుకారాం రాథోడ్, గృహ నిర్మాణశాఖ డీఈ నర్సయ్య, తదితరులు ఉన్నారు.



ఇళ్లను పరిశీలిస్తున్న ఛైర్మన్ భూంరెడ్డి



మాట్లాడుతున్న సినీహీరో సప్తగిరి, పక్కన సినీ నిర్మాత రవికిరణ్

చిత్రీకరణకు అనువైన ప్రదేశమిది

★ సినీహీరో సప్తగిరి

పాలనాప్రాంగణం: సినిమా చిత్రీకరణకు ఇక్కడి ప్రదేశాలు ఎంతో అనువుగా ఉన్నాయి.. ఇకపై హైదరాబాద్ నుంచి జిల్లాకు రావాల్సిందేనని సినీహీరో సప్తగిరి పేర్కొన్నారు. సప్తగిరి ఎల్ఎల్‌బి చిత్రీకరణలో భాగంగా ఆదిలాబాద్‌కు వచ్చిన ఆయన నిర్మాత రవికిరణ్‌తో కలసి ఆదిలాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. పచ్చని చెట్లు, అడవులు, ఆహ్లాదకర వాతావరణం, పెన్‌గంగ నది పరిసరాలు తనకు బాగా నచ్చాయని తెలిపారు. సినిమా పాట షూటింగ్‌కి ఇతర ప్రాంతాలకు వెళ్లాలని అనుకున్నామని, ఇక్కడి అందాలను చూసిన తరవాత ఆ నిర్ణయాన్ని మార్చుకున్నామన్నారు. ప్రస్తుత సినిమా రైతు సమస్యల పరిష్కారంలో ఓ లాయరు ఏం చేశారన్న కథాంశంతో ఉంటుందని వివరించారు. నిర్మాత రవికిరణ్ మాట్లాడుతూ జిల్లావాస్తవ్యుడిగా జిల్లాలో షూటింగ్ చేస్తే బాగుంటుందని తాంసి-కెలో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరమైతే మరిన్ని ప్రదేశాల్లోనూ షూటింగ్ కోసం పరిశీలిస్తామని తెలిపారు. సమావేశంలో యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు కాడిగిరి రఘువీర్‌యాదవ్, శైలేందర్‌యాదవ్, మేనేజరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



క్యారం ఆడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే : ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ప్రారంభించారు. న్యాయవాదులతో కలిసి కాసేపు క్యారంబోర్డు ఆడారు. ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. న్యాయవాదులంతా క్రీడాపోటీల్లో పాల్గొని బహుమతులు పొందాలని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌సింగ్, ఉపాధ్యాక్షులు గాంగారాం, కార్యదర్శి నాగేశ్వర్, సంయుక్త కార్యదర్శి సంగెం సుధీర్, క్రీడల కార్యదర్శి బద్రీశ్వర్, న్యాయవాదులు రమణారెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూరు: ఎటువంటి విద్యార్హతలు లేకున్నా కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దూరవిద్యలో డిగ్రీ బీఏ, బీకాం చదవాలనే ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఉట్నూరు దూరవిద్య సమన్వయకర్త రాథోడ్ శ్రావణ్ ఒక ప్రకటనలో కోరారు. 2017-18కి సంబంధించి దూరవిద్య డిగ్రీ ప్రవేశ పరీక్ష రాసి ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు. 30.06.2017నాటికి 18ఏళ్లు నిండి ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ పూర్తయినవారు నేరుగా ప్రవేశం పొందవచ్చు. వివరాలకు ఉట్నూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దూరవిద్య కేంద్రంలో సంప్రదించాలి.

నిర్లక్ష్యం 'తుప్పు' పడుతోంది!



తాళ్లపేట అటవీ శాఖ కార్యాలయంలో మాయమైన ఆటోల టైర్లు, భాగాలు



అటవీ కార్యాలయంలోని వాహనాల దుస్థితి

తాళ్లపేట(దండేపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మనకు ఏదైనా వాహనం ఉంటే దాన్ని చక్కగా ఉపయోగించుకుంటాం. మరమ్మతులు వస్తే సకాలంలో బాగు చేయించి ఉపయోగించుకుంటాం. మనకెందుకులే అనుకుని గాలికి వదిలేయం కదా. కాని దండేపల్లి మండలం తాళ్లపేట అటవీ శాఖ కార్యాలయంలో కొన్నేళ్లుగా మగ్గుతున్నవాటిని చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యపు 'తుప్పు' ఇట్టే బయట పడుతుంది. అటవీ శాఖ అధికారులు వివిధ సందర్భాలలో పట్టుకొని కార్యాలయం ఆవరణలో ఉంచినవాటిని వేలం వేయకపోవడంతో ఏళ్ల తరబడి ఉంటూ తుప్పు పడుతున్నాయి. అవి వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ఇప్పటికే కొన్నింటి విడిభాగాలు మాయమయ్యాయి. మరికొన్ని తుప్పు పట్టాయి. పట్టుబడినవాటిని విడిపించుకోవడం సంబంధిత యజమానులకు తలకు మించిన భారంగా మారుతుండటంతో ఎవరూ వీటి జోలికి వెళ్లటం లేదు. ఎప్పటికప్పుడు వేలం వేయకుండా అధికారులు కొన్ని సంవత్సరాలు వేచి ఉండాల్సి రావడంతో ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. దెబ్బతిన్నవాటిని కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో కార్యాలయ ఆవరణం మొత్తం వీటితో నిండిపోయింది. అధికారులు ముందుగానే స్పందించి అవసరమైన చర్యలు చేపడితే వృథాగా మారకుండా ఉండటమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది.

అమరుల స్ఫూర్తియాత్ర ప్రచార గోడప్రతుల ఆవిష్కరణ

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆత్మహత్యలు లేని సమగ్ర వ్యవసాయ విధానం రావాలని ఈ నెల 11, 12 తేదీల్లో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో తెఐకాస ఛైర్మన్ కోదండరాం చేపట్టే అమరుల స్ఫూర్తి యాత్ర ప్రచార గోడప్రతులను గురువారం మంచిర్యాలలో ఆ సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెఐకాస నాయకులు బాబన్న, సంజీవ్ మాట్లాడుతూ జిల్లాలోని తెలంగాణవాదులు అమరుల స్ఫూర్తి యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెఐకాస నాయకులు మహ్మద్ ఫయాజ్, కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో ఉత్సాహం.. దేశభక్తి సందేశం



జాతీయజెండాను ప్రొఫైల్‌గా పెట్టుకోవాలని ఒక వ్యక్తి పంపిన సందేశం; ఫేస్‌బుక్‌లో ప్రొఫైల్ చిత్రంగా పెట్టుకున్న త్రివర్ణ పతాకం

★ వాట్సాప్, ఫేస్‌బుక్ ప్రొఫైల్ చిత్రంగా త్రివర్ణ పతాకం

ఏసీసీ, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో దేశానికి సంబంధించిన ఏ సందేశం వచ్చినా ప్రజలు వెంటనే స్పందిస్తున్నారు. ఆచరణలో పెట్టేస్తున్నారు. రెండు రోజుల నుంచి యువత విన్నపం అంటూ జాతీయజెండాను తమ వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ప్రొఫైల్ చిత్రంగా పెట్టుకుని దేశ ఔన్నత్యాన్ని చూపించాలని సూచిస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాన్ని పెట్టి దేశభక్తిని చాటుతున్నారు. ప్రపంచ రికార్డు దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ స్ఫూర్తిని తాత్కాలికంగా కాకుండా యువత నిరంతరాయంగా కొనసాగించాలని పెద్దలు కోరుతున్నారు.